


www.voodyam.com Estd :1999

# వుదయం

శనివారం, అక్టోబర్ 18, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 245 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




### వైకాపా హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు

### తితిదే ఈవోపై

## హైకోర్టు ఆగ్రహం

- కౌంటర్ దాఖలు చేయకపోవడంపై..
- తితిదే అధికారుల తీరుపై అసహనం



**అమరావతి:** తిరుమల పరకామణి చోరీ కేసుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఉన్నత న్యాయస్థానానికి సీఐడీ సమర్పించింది. ఈ ఘటనపై కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తితిదే ఈవోపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తితిదే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ నెల 27న ఈవో న్యాయస్థానం ముందు హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో రూ.20 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు తితిదే సమయం కోరింది. ఇందుకు సమయమిస్తూ విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల 27కు వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోకాయుక్తతో రాజీ చేయించారు. శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది. మరోవైపు దీనికి సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం సీఐడీ విచారణకు ఆదేశించింది. దీంతో పరకామణిలో దస్త్రాలను సీఐడీ సీజ్ చేసింది.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం



**అమరావతి అక్టోబర్ 17 వుదయం బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబ శివ ప్రతాప్, రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థ సారధి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వా రకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు రిజి స్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డబ్బులిచ్చుకో.. కట్టుకో..



అక్రమంగా కట్టెయ్..

## అడిగేదెవరు !

### డబ్బులివ్వండి.. భవ నాలు ఇష్టానుసారం కట్టుకోండి అనేలా ఉంది టౌన్ ప్లానింగ్ అధికారులతీరు

జిల్లా అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది..అనుమతులు లేకుండా భారీ భవంతులు, కమర్షియల్ షాపులు కట్టేస్తున్నారు.గత ఐదేళ్లగా పరిస్థితి మితిమీరింది. ప్రస్తుతానికి అదే కొనసాగు తోంది. అయినా అడిగే నాథుడే కనిపించడం లేదు. తాడిగడప మున్సిపాలిటీ లో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు నిర్మించారు.

తాడిగడప పురపాలక సంఘం గత ఐదేళ్లు అక్రమ భవన నిర్మాణాలకు అడ్డాగా మారిపోయింది.గత వైసీపీ పాలన నుంచి నేటి వరకు నిబంధనల ఊసేలేదు. ఒక పక్క అధికారులకు మామూళ్లు..మరోపక్క సిఫార్సు లతో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. సాక్షాత్తు పట్టణ పరిధిలోని కానూరు 80 అడుగుల రోడ్డు పక్కన నిర్మించిన అనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ షాపులు నిర్మించినా యజమాని. పట్టణ పరిధిలో గత ఐదున్నరేళ్లలో సుమారు వందకు పైగా అక్రమ భవన నిర్మాణాలు ఉన్నాయి. ప్రధాన రహదారిపై ఈ భవన నిర్మాణం కనిపిస్తున్నా అధికారుల్లో చలనం లేదు.కారణం అధికారులకు భారీగానే తాయిలాలు అందినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇలాంటి కమర్షియల్ షాపులు పట్టణంలో ఎన్నో ఉన్నాయి. నూతనంగా వచ్చిన తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ చర్యలు శూన్యం.

- పట్టణాల్లో వందల భవనాలు
- కన్నెత్తి చూడని అధికారులు
- మామూళ్ల మత్తే కారణం
- నాయకులతో సిఫారసులు
- కూటమి వచ్చినా ఆగని వైనం
- జిల్లా వ్యాప్తంగా ఇదే తీరు

**కృష్ణాజిల్లా అక్టోబర్ 16 వుదయం న్యూస్ బ్యూరో :** డబ్బులివ్వండి.. భవ నాలు ఇష్టానుసారం కట్టుకోండి అనేలా ఉంది టౌన్ ప్లానింగ్ అధికారులతీరు.. మామూళ్ల మత్తులో జోరుగా అక్రమ నిర్మాణాలను వది లేస్తున్నారు. వ్యాపార భవన సముదాయమైనా.. గృహ నిర్మాణమైనా అనుమ తుల్లేకపోయినా నిర్మించుకోవచ్చు. ఇలా జరగాలంటే అధికారులకు మామూళు అందిస్తే చాలు. అక్రమ భవన నిర్మాణాల వంక కన్నెత్తి చూసే అధికారులు ఉండరు. ఇలాంటి నిర్మాణాల మీద ఫిర్యాదులు వస్తే మాత్రం సంబంధిత అధికారులు తమ ఉద్యోగ భద్రత కోసం ఆ భవన నిర్మాణ యజమానులకు నోటీసులు ఇచ్చి సరిపెట్టేస్తారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అక్రమ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలపై కోర్టుకు వెళ్లరు ఇదంతా మామూళ్ల మహిమ. దీంతో జిల్లాలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి.

కూటమి ప్రభుత్వ ఖచ్చితంగా అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరిస్తుందనే దీమాలో యజమానులు ఉన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ.700 కోట్లు ఆదాయం వచ్చేలా చేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రెగ్యులర్ చేస్తుందనే నమ్మకంలో అక్రమ నిర్మాణదారులు ఉన్నారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన మునిసిపల్ మంత్రి నారాయణ కూడా ప్లాన్లకు మించి అదనపు శ్లాబ్ నిర్మాణాలు చేసిన వాటిని నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీంతో నిర్మాణదారులకు భయంపోయింది. కొంత మంది అక్రమార్కులు దీనిని వెసులుబాటుగా చేసుకునేందుకు రేయింబవళ్ళు నిర్మాణాలు చేస్తున్నట్టు తెలిసింది. ఏడాది కిందట నిర్మించుకున్నవాటిని పునఃపరిశీలన చేశాక మాత్రమే క్రమబద్ధీకరిస్తారు. భవనాల క్రమబద్ధీ కరణ జరిగితే ఒక్క తాడిగడప మున్సిపాలిటీ నుంచే సుమారు రూ.10 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సంవత్సరంలో వచ్చే అవకాశం ఉంది. అయితే రూల్స్‌ను మరింతగా బ్రేక్ చేసి చీట్ చేసిన వాటిని మాత్రం క్రమబద్ధీకరించే అవకాశాలు లేవు.

## భవిష్యత్తును మార్చేది సంస్కరణలే



- ముఖ్యమంత్రి చంద్రబాబు
- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ క్యాంపైన్
- కాంపిటిషన్లో గెలుపొందిన విద్యార్థులను కలిసిన ముఖ్యమంత్రి
- విజేతలకు సర్టిఫికెట్లు అందచేసిన చంద్రబాబు నాయుడు



**అమరావతి, అక్టోబర్ 17 వుదయం బ్యూరో :** భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యా వసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందు తాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆత్మనూన్యత భావాన్ని విడనాడండి



సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గుణదల గంగిరెడ్డుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెడ్డుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖి చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెను ప్రకారం పెసరపప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు.

- కలెక్టర్ డా. జి. లక్ష్మీశ
- ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి
- ప్రతిబంధకాలను అధిగమించినప్పుడే అశించిన స్థాయికి ఎదుగుతాం
- ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉన్నత శిఖరానికి చేరండి

**విజయవాడ అక్టోబర్ 17 వుదయం బ్యూరో :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని ప్రజా భూమి ప్రతినిధివిడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్ధేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు.

అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునాతన మౌలిక వసతులు. పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యశించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఎంతో మంది మహానుభావాలు వసతి గృహాలలో ఉండి చదువుకుని అత్యంత ప్రతిభావంతులయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని కష్టాన్ని ఇష్టంగా చేసుకుని శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ డవలప్మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్‌ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యంతులను చేసి పట్టుదలతో మంచి విద్యను అభ్యశించేందుకు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి ఒక రోజు హాస్టల్స్‌ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చలార్చిన నీటిని వినియోగించాలన్నారు. హాస్టల్స్‌కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తు న్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహాంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘ్రీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహా సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



## పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు



- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- మోపిదేవి దేవస్థానం కోనేరు వద్ద రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కేశ ఖండన శాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభం

**అవనిగడ్డ (వుదయం ప్రతినిధి):** మోపిదేవి పుణ్యక్షేత్రానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఎదుట ఉన్న స్వామి వారి కోనేరు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీజీఎఫ్ నిధులు రూ.కోటి ఇరవై లక్షలతో నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వేద మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తుల కోసం ఇప్పటికే చేపట్టిన భక్తుల కోసం గదులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావచ్చినట్లు తెలిపారు. ఇంకా భక్తుల కోసం దాతలు ముందుకు వస్తే వారి పేరుతో గదులు, కాటేజీలు నిర్మించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు దాతలు సహకరించి దేవస్థానం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రోత్సాహంతో భక్తులకు

## ప్రముఖ కవి "ఎక్స్-రే కొల్లూరి" మృతికి ఎమ్మెల్యే సంతాపం



అవనిగడ్డ, ఆక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) : ఎక్స్-రే కొల్లూరిగా గుర్తింపు పొందిన ప్రముఖ కవి, ఎక్స్-రే సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు కవి కొల్లూరి సూర్యనారాయణమూర్తి (69) ఆకస్మిక మరణం తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కూడా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం గురించి తనతో ఫోనులో మాట్లాడినట్లు తెలిపారు. చివరి శ్వాస విడిచేవరకూ సాహితి, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల నిర్వహణ గురించి పరితపించే వారన్నారు. కొల్లూరి సూర్యనారాయణమూర్తి ఎక్స్-రే అవార్డుల ద్వారా ఎందరో కవులలో స్ఫూర్తి నింపారన్నారు.

విజయవాడలో మహాకవి శ్రీశ్రీ విగ్రహ ప్రతిష్ఠాపన చేయించారని తెలిపారు. ఆయన నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తనను పిలిచేవారని, కొల్లూరి సూర్యనారాయణ మూర్తిలాంటి నిర్మాణ కార్యకర్తలు అరుదుగా ఉంటారన్నారు. ప్రత్యేకించి సాహిత్య రంగం గొప్ప స్ఫూర్తి ప్రదాతను కోల్పోయిందన్నారు. కొల్లూరికి ఆత్మశాంతి కలిగించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## మెడిరియన్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

♦ అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు

♦ ఇందులో భాగంగా ఈ సమావేశానికి పిసిపిఎన్‌డిటి నోడల్ అధికారి డాక్టర్.ఉమా హాజరైనారు



కర్నూలు ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): అనంతరం మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,కుటుంబ సభ్యులకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించినారు.ఆడపిల్లల శాతం తగ్గిపోవడం ఆందోళనకరమని,ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ఆణిముత్యమని వారిని కాపాడి ప్రోత్సహించాలని తెలిపారు.పుట్టబోయే శిశువు ఆడైనా మగ అయినా అందుకు కారణం తండ్రి అని తెలిపారు. మాస్ మీడియా అధికారి ప్రకాష్ రాజు మాట్లాడుతూ గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ నిషేధ చట్టం నిబంధనలను తెలియజేస్తూ సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని,స్త్రీ పురుషుల మధ్యన ఎలాంటి వివక్ష చూపరాదని తెలిపారు. ఆరోగ్య విస్తరణ మరియు విద్యాధికారి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఆడ పిల్లలపై వివక్ష చూపుతున్న గర్భవతి అయినా లేదా వారి కుటుంబసభ్యులు వారు కూడా ఆడపిల్లలలే అనే విషయాన్ని మరచిపోవడము చాలా బాధకారము,ఇలాగే కొనసాగితే ఆడపిల్లల నిష్పత్తితగ్గి సమాజంలో అసమతుల్యత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్.మాధవి,డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి ,పిసిపిఎన్‌డిటి కన్సల్టెంట్ సుమలత ,ఆరోగ్య కార్యకర్త మరియమ్మ,ఆషా కార్యకర్త నాగమణి మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## వొకేషనల్ కళాశాల లో ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలిగే సమస్యలపై అవగాహన కార్యక్రమం



కర్నూలు ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): కర్నూలు, బి-క్యాంప్: ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపేట్) ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలిగే పర్యావరణ సమస్యలు" అనే అంశంపై శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగ స్వామి నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మన జీవితంలో సౌకర్యం కలిగిస్తున్నప్పటికీ, దాని నిర్లక్ష్య వాడకం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టి, నీరు, గాలిని కలుషితం చేయడంతో పాటు భూగర్భ జలాల నాణ్యతను తగ్గిస్తున్నాయని, జంతువులు మరియు సముద్ర జీవులకు ఇది ప్రాణహాని కలిగిస్తోందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కాల్చడం వలన హానికరమైన విష వాయువులు ఉత్పత్తి అవుతాయని, వాయు కాలుష్యానికి కారణమై శ్వాస సంబంధిత వ్యాధులను కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణ రక్షణకు తోడ్పడాలని ఆయన విద్యార్థులకు పిలుపు నిచ్చారు. విద్యార్థులకు ప్లాస్టిక్ రీసైక్లింగ్, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ల ప్రాముఖ్యత, మరియు "రెడ్యూస్ రేస్ రేసైకిల్ " సూత్రాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేష్, శ్రీధర్, బాల శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బేతంచెర్ల పట్టణ యువకులు

♦ నరేంద్ర మోడీ పర్యటన వల్ల రాయలసీమకు ఒరిగింది ఏమి లేదు

♦ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మి నరసింహ యాదవ్



కర్నూలు,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): శనివారం నంద్యాల చెక్ పోస్ట్ లో ఉన్న దామోదరం సంజీవయ్య పార్టీ కార్యాలయములో కాంగ్రెస్ పార్టీలో నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ సమక్షంలో బేతంచెర్ల పట్టణానికి చెందిన షాషా వలి, ముస్తాక్, మొహిద్దీన్, రహీం లు చేరడం జరిగింది. ఈ సందర్భంగా జె. లక్ష్మి నరసింహ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీపై రోజు రోజుకు ఆదరణ,నమ్మకం పెరుగుతుందని, ఈ దేశానికి బీజేపీ సిద్ధాంతాలు ప్రమాదకరం అని, నిన్నటి దినం కర్నూల్ పర్యటనకు వచ్చి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాయలసీమకు మొండి చేయి చూయించారని , రాయలసీమ ముఖ ద్వారం అయినా కర్నూలుకు నిన్న నరేంద్ర మోడీ వచ్చి పాడిందే పాట పాచి పండ్ల దాసరి అన్నట్లు పాత పథకాలే అనౌన్స్ మెంట్ చేసి వెళ్లారని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినా పార్టీ,ఈ దేశములో ఎందరో రాజకీయ నాయకులను తయారు చేసినా శిక్షణా పాఠశాల వంటిదని,ఈ దేశములో ఎన్నో కేంద్రియవిద్యా సంస్థలు నిర్మించి,నడిపించిన పార్టీ,ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు,జాతీయ రహదారులు,నిర్మించిన పార్టీ,దేశములో పేదరిక నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేసిందని,ఈ పార్టీలో చేరడం అంటే దేశానికి సేవచేసే సౌభాగ్యం కలుగుతుంది.అని పార్టీ లో చేరిన యువకులు అన్నారు.

బీజేపీ చేసే తప్పుడు ఆలోచనల వలన వేల మంది యువకులు, మేధావులు,కవులు,కళాకారులు, చేరటానికి ఎంతో ఉత్సాహంగా కనపడుతున్నారు.ఈ కార్యక్రమం లో డోన్ నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి,డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్,హెచ్. బాలస్వామి,డిసిసి అధికార ప్రతినిధి సోషల్ మీడియా చైర్మన్ సంజీవ్ కుమార్, బేతంచెర్ల మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు,మైనారిటి రాష్ట్ర నాయకులు రజాక్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు బోయ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## 40, 44, 47, డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోర్ గద్ది చౌడ్ కార్యక్రమం



కడప ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): ఓట్ చోర్ గద్దిచౌడ్ కార్యక్రమంలో భాగంగా 40 డివిజన్ జహర్ అహ్మద్, 47వ డివిజన్ మొహమ్మద్ హుసేన్, 44 డివిజన్ రహమతుల్లా సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఫేక్ కమల్ బాషా క పాల్గొనడంతో ప్రజలు ఇంకా ఉత్సాహవంతంగా ముందుకు వచ్చారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రారంభించిన ఈ కార్యక్రమం రాజ్యాంగబద్ధంగా జరుగుతుందని రాజ్యాంగంలోని మన ఓటు హక్కును మనం సద్వినించుకోలేకపోవడం బాధాకరమని ఈ విషయంపై ఎలక్షన్ కమిషన్ కూడా స్పందించకపోవడంతో ఈ ఉద్యమం మొదలుపెట్టామన్నారు. ఈ ఉద్యమాన్ని పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆధ్వర్యంలో సుమారు నెలరోజులు పాటు జరిగిన కార్యక్రమంలో కడప నగరంలో 40, 44, 47 డివిజన్లలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారని ఇందుకు కారణం ప్రజలకు ఓటు చోరీ గురించి అవగాహన వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శనివారం రోజు కేపియస్ రౌండ్ టేబుల్ సమావేశం

♦ గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఐక్య పోరాటంపై చర్చ



కర్నూలు ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీరు' అనే నినాదంతో కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) ఆధ్వర్యంలో శనివారం గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు సంబంధించిన 'ఐక్య పోరాటం'పై చర్చించడానికి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశం బిర్లా కాంపౌండ్‌లోని కేపిఎస్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి ఉద్యమ నేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ఆవశ్యకత, సాధన కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళిక వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

## గోపు రాజీవ్ కుమార్ కుమారుని పెళ్లి వేడుకలో విక్కుర్తి



అవనిగడ్డ అక్టోబర్17 (అవనిగడ్డ ప్రతినిధి): విజయవాడకు చెందిన ప్రముఖులు గోపు రాజీవ్ కుమార్ కుమారుని పెళ్లి వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.విజయవాడకు చెందిన గోపు రాజీవ్ కుమార్, పద్మలత దంపతుల కుమారుడు డాక్టర్ నాగ సాయి అనిరుధ్ అలాగే తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది వాస్తవ్యులు పోతురాజు వెంకటకృష్ణ రావు ( లేట్ ), పూర్ణ సత్యవాణి దంపతుల కుమార్తె డాక్టర్ నిఖిల శ్రీలక్ష్మి పావని ల వివాహం విజయవాడ గురునానక్ కాలనీలో గల ఎన్.ఎ.సి కళ్యాణ వేదికలో అత్యంత వైభవంగా జరిగింది.వివాహ కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి శ్రీనివాస్, వధూవరులు నాగ సాయి అనిరుధ్, నిఖిల శ్రీ లక్ష్మి పావని దంపతులను ఆశీర్వదించారు. శ్రీనివాస్ తో పాటు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వివాహానికి హాజరై, నవ దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వరుడు, వధువు కుటుంబ సభ్యులు, బంధువులు, విజయవాడకు చెందిన పలువురు ప్రముఖులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఏపీ రూపు రేఖలు మార్చనుందీ

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి): స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం రోడ్డులో ఉన్నటువంటి టిడిపి కార్యాలయం నందు శుక్రవారం విలేకరుల సమావేశంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో మోదీ సహకారంతో సీఎం, డి సీఎం ఏపీ అభివృద్ధి చేయనున్నారు. ఏపీకి గూగుల్ సంస్థ రావడం శుభ పరిణామం అని సముద్ర మార్గాన్ని ఉపయోగించి ఈ డేటా సెంటర్ ను తెస్తున్నారు అని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. అంతేకాకుండా అభివృద్ధి వికేంద్రీకరణకు కూటమి కట్టుబడి వుంది అని గూగుల్ డేటా సెంటర్ భవిష్యత్తులో ఏపీ రూపు రేఖలు మార్చనుందీ అని గ్రామీణ అభివృద్ధి సాధ్యం అని తెలియజేశారు. దేశం గర్వించదగ్గ సంస్థ ఏపీకి వస్తుంటే వైసీపీ వారు మాత్రమే ఇబ్బందులు పెడుతున్నారు అని ఆయన అన్నారు. త్వరలో పీఎం మోదీ చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కౌన్సిలర్ కమాల్ బాష, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, వద్ది ఓబులేసు. తదితరులు పాల్గొన్నారు.

## మానవీయత ఉట్టిపడేలా ఆర్ డి ఒ భానుప్రకాష్ రెడ్డి సేవలు

♦ సర్వేయర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ ప్రశంస



తిరుపతి, అక్టోబర్ 17, (వుదయంప్రతినిధి): తిరుపతి జిల్లా నాగలాపురం మండలం భూ సర్వేయర్ సునీత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన నేపథ్యంలో ఆమె మృతి పట్ల శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భానుప్రకాష్ రెడ్డి అందించిన సేవలపై జిల్లా సర్వేయర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బి చరణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నాగలాపురం మండలం భూ సర్వేయర్ సునీత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందన్నారు. ఈ క్రమంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భానుప్రకాష్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆయన అందించిన సేవలు హర్షనీయమని చరణ్ కొనియాడారు. సునీత పార్థివ దేహానికి పంచనామా నుంచి పార్థివ దేహాన్ని స్వగృహం తరలించే వరకు ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి దగ్గరుండి అన్ని సకాలంలో చేయించి పార్థివ దేహాన్ని పంపడం తన మానవీయతను చాటుకుందని చరణ్ కొనియాడారు. ఉన్నత స్థానంలో ఉండి ఆపదలో ఉన్న చిరు ఉద్యోగులకు సేవలు అందించడంలో ఆర్ డి ఒ భానుప్రకాష్ రెడ్డి ఆదర్శప్రాయుడని చరణ్ అభివర్ణించారు. ఆర్ డి ఒ భాను ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరు పట్ల చిరు ఉద్యోగులు ఫిదా అయినట్లు ఆయన తెలిపారు. భాను ప్రకాష్ రెడ్డి సేవలను ఆదర్శంగా తీసుకొని రెవెన్యూ ఉద్యోగులంతా పనిచేస్తారని ఆయన అన్నారు.

## అపోలో డయాగ్నొస్టిక్స్ ను ఘనంగా ప్రారంభించిన పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితరెడ్డి




కర్నూలు ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): కర్నూల్ పట్టణంలో, మాధవి నగర్ లో అపోలో డయాగ్నొస్టిక్స్ ను పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యేను అపోలో సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు . కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి జోనల్ బిజినెస్ హెడ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ, డాక్టర్ శాంతి దమయంతి చీఫ్ ఆఫ్ ల్యాబ్ అపోలో, తులసి రెడ్డి ల్యాబ్ మేనేజర్, రంగముని ఏరియా మేనేజర్ కర్నూల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అపోలో దయాగ్నస్టిక్ అనగానే ఒక బ్రాండ్ అన్నారు అంతే కాకుండా అపోలో హాస్పిటలల్స్ కానీ అపోలో ఫార్మసీ గాని నాణ్యమైన ప్రమాణాలతో ప్రజలకు మంచి వైద్యాన్ని కొన్ని సంవత్సరాలుగా అందిస్తుందన్నారు. కావున కర్నూల్ నగర ప్రజలందరూ ఈ అపోలో దయాగ్నొస్టిక్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం జోనల్ బిజినెస్ హెడ్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ శాంతి దామయంతి లు మాట్లాడుతూ మన కర్నూల్ నగరంలో 10 కి పైగా ల్యాబ్స్ ఉన్నాయన్నారు మన దయాగ్నస్టిక్స్ లో ప్రతి బ్లడ్ టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయన్నారు శాంపిల్స్ ని కూడా ఇంటి దగ్గరికి వచ్చి కలెక్ట్ చేసుకుంటామన్నారు తర్వాత రిపోర్టును కూడా వాట్సాప్ ద్వారా కాని మెయిల్ ద్వారా కానీ అందిస్తామన్నారు మన ల్యాబ్ లో బ్లడ్ టెస్ట్ నుంచి క్యాన్సర్ టెస్ట్ వరకు లివర్ ఫంక్షనింగ్ కానీ బి12, థైరాయిడ్, క్యాల్షియం వంటి అన్ని రకాలైన పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు మన ల్యాబ్ లో తక్కువ ప్యాకేజీకే పరీక్షలు చేయబడతాయన్నారు కావున ప్రజలు అపోలో దయాగ్నొస్టిక్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ ల్యాబ్ కు దగ్గరలోనే మరి ఒక ల్యాబ్ జోహారాపురం రోడ్ నంద్యాల చెక్ పోస్ట్ నందు కలదు అన్నారు కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సభతో కోట్ల రూపాయలు దుర్వినియోగం తప్ప ప్రజలకి ఒరిగింది ఏమీ లేదు

♦ సిపిఐ మండల కార్యదర్శి రమేష్



కర్నూలు,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): ఓర్వకల్ మండలం నన్నూరు విలేజ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ పేరుతో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది . వల్ల సభ వల్ల ప్రజలకి ఒరిగింది ఏమీ లేదని సిపిఐ మండల కార్యదర్శి రమేష్ శుక్రవారం విమర్శించారు.ఓర్వకల్లు మండల కార్యాలయంలో సిపిఐ మండల సహకార దర్శి సుధాకర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదన్నారు. పదివేల బస్సులను బహిరంగ సభకు బస్సులు తరలించడంలో బస్సులేక ప్రజలు ఎక్కడికైనా పోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ బహిరంగ సభకు 350 కోట్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.. వామపక్ష నాయకులను ఉద్యమకారులను అరెస్టు చేసి బహిరంగ సభ జరుపుకోవడం దారుణం అన్నారు. పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను నెరవేరుస్తాము అని తెలిపిన నాయకులు విభజన హామీలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.. రాయలసీమ వెనుకబాటు తనానికి ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి ఒక పైసా కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. బలవంతపు భూసేకరణలో పేద రైతుల భూములు లాక్కొని సోలార్ కంపెనీల పేరుతో బడ కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఓర్వకల్లు మండలంలో అనేక పరిశ్రమల కొరకి వేల ఎకరాలు రైతుల భూములు లాక్కొని సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా తీసుకోవడం జరిగింది. అయితే అనేక పరిశ్రమల్లో భూములు కోల్పోయిన రైతులకు కొంతమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది ఇంకా చాలామంది రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు . పునరావాసం కూడా కల్పించలేదు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి పునర్వాసం కల్పించాలని అదేవిధంగా మండలంలో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు పరిశ్రమలలోఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా ఏఐవైఎఫ్ నాయకులు వలి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అండతో హమాలి కార్మికుల కడుపు కొడుతున్న కర్నూలు జి జి హెచ్అధికారులపై తీసుకోవాలి

♦ సిఐటియు నగర ఉపాధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు



కర్నూలు,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): కర్నూలు నగర పరిధిలో ఉన్న బుధవారపేట ఏరియాలలో నివాసముండి గత 30 సంవత్సరాల నుండి కార్మిక శాఖ కార్యాలయంలో యూనియన్ రిజిస్టర్ చేసుకుని లోడింగ్ అన్లోడింగ్ పనుల ద్వారా ఉపాధి పొందుతున్న హమాలి కార్మికులమైన మేము కర్నూలు మ్యూజియం హంద్రీబ్రిడ్జి నుండి కేసి కెనాల్ వినాయక టెంపుల్ వరకు,బుధవార్ పేట ఏరియా నుండి లక్ష్మీ గార్డెన్ వరకు హమాలి పని చేసుకొంటు 60మంది కార్మికులు కుటుంబాలను పోషించుకుంటున్నామని మా పని లాక్కుని మా కడుపు కొడుతున్న హాస్పిటల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నగరఉపాధ్యక్షులు(హమాలి యూనియన్ సెక్రటరీ)నాగరాజు మాట్లాడుతూ ప్రకటన విడుదల చేశారు,కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో,కలెక్టర్ ఆఫీస్ లోను,ప్రవేట్ షాపులలో చాలా సంవత్సరాల నుండి లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్నామని, అలాగే ప్రభుత్వ ప్రైవేటు కన్స్ట్రక్షన్ వర్క్ ల దగ్గర మెటీరియల్ ను లోడింగ్ అన్లోడింగ్ చేసుకొని వాటి కూలీ ద్వారా జీవనం పొందుతున్నమని తెలిపారు,అలాంటి మాపై ఈ మధ్యకాలంలో హాస్పిటల్ అధికారులు హాస్పిటల్ కు కావలసిన వస్తువులను,మెటీరియల్ వస్తే లోడింగ్ అన్లోడింగ్ పనులు మాకు చెప్పకుండా అక్కడ క్లీనింగ్ కోసం ఏర్పాటుచేసిన శానిటేషన్ వర్కర్స్ ను భయపెట్టి లోడింగ్ అన్ లోడింగ్ చేయించుకుని ఆర్థిక లబ్ధి పొందుతూ మా పనిని లాక్కుని మా కడుపులు కొడుతున్నారని బాధ వ్యక్తం చేశారు, నిన్న జరిగిన ప్రధానమంత్రి సూపర్ జీఎస్టీ బహిరంగ సభకు వాడిన వస్తువులు అని ఈ రోజున హాస్పిటల్ లోనికి కొన్ని వస్తువులు లారీల ద్వారా వస్తే వాటిని అన్లోడింగ్ చేయడానికి హమాలీలమైన మేము వెళ్ళగా హాస్పిటల్ అధికారులు అక్కడ ఉండే హౌస్ పోస్ట్ పోలీస్ అధికారులను తీసుకొని మా వర్కర్లను మమ్ములను భయపెట్టి మా పని లాక్కొని శానిటేషన్ వర్కర్స్ తో చేయించడం కరెక్ట్ కాదని మేము విన్నయించిన కనికరించలేదు,ఇలాంటి పనులను హాస్పిటల్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా అక్కడ ఉన్న శానిటేషన్ కార్మికులను వారి సూపర్వైజర్ల ద్వారా భయపెట్టి ఇలాంటి పనులనుహొహొచేయించడం శరమాములుగా మారిందని వారికష్టం ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడికెళుతుందని ప్రశ్నించారు,ఇలాంటి వారి వలన ప్రభుత్వ జనరల్హొహస్పటల్ అవినీతికి అడ్డాగా మారిందని దీనిపైన ప్రభుత్వ అధికారులు,కలెక్టర్ హాస్పిటల్ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకొని మా పని మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు లేని పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.హొహొహొ

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలి పోతారని

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు.**



కర్నూలు ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం మోసాలపై ప్రజలకు చైతన్య చేసి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం కాకుండా కోటి సంతకాల సేకరణకు కృషి చేయాలని ఎస్వీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలుగు దేశం పార్టీ నేతలు, మంత్రి నారా లోకేష్ పిపిపి విధానం తో 10 వేల కోట్ల రూపాయల విలువైన 12 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు బినామీలను పెట్టి దోచుకోవాలని చూస్తున్నారని ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని త్వరలో నే రాష్ట్ర గవర్నర్ దృష్టి తీసుకొని వెళ్ళి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## చైనాలో పెట్టుబడులు పెంచుతాం



చైనాలో పెట్టుబడులు పెంచుతామని ఆపిల్ కంపెనీ తెలిపింది. అమెరికా, చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఆపిల్ కంపెనీ చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆపిల్ కంపెనీ సీఈఓ టిమ్ కుక్ బుధవారం చైనా పరిశ్రమల మంత్రి లీ లెచంగ్‌తో సమావేశమయ్యారు. ఆ వివరాలను చైనా ప్రభుత్వం విడుదల చేసింది. ఆపిల్ కంపెనీ చైనా మార్కెట్‌లో మరిన్ని ఉత్పత్తులు ప్రవేశపెడుతుందని, చైనా సరఫరాదారులతో కలిసి అభివృద్ధి చెందుతుందని సమావేశం సందర్భంగా లీ లెచంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపిల్ సహా విదేశీ కంపెనీలకు మంచి వ్యాపార వాతావరణం కల్పిస్తామని చెప్పారు. చైనా పర్యటన సందర్భంగా కుక్ షాంఘైలోని ఆపిల్ స్టోర్‌ను సందర్శించారు. చైనా గేమ్ డెవలపర్లతో సమావేశమయ్యారు. కాగా ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ చైనాలో ఏ మేరకు పెట్టుబడులు పెడుతుందన్న సమాచారం ప్రభుత్వ ప్రకటనలో ఇవ్వలేదు. అమెరికా, చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం ఇప్పటి వరకూ ఈ కంపెనీపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దేశీయ దిగ్గజ కంపెనీలకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. హూవై వంటి చైనా కంపెనీలపై అమెరికా చాలా కాలం క్రితమే ఆంక్షలు విధించింది. ప్రపంచంలో అతి పెద్ద వినియోగదారుల మార్కెట్ అయిన చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తే అధ్యక్ష భవనం ఆగ్రహించి తమ వ్యాపార ప్రయోజనాలను దెబ్బతీస్తుందేమోనని అనేక దేశీయ కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. అందుకే చైనాలో పెట్టుబడులపై అవి ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దేశీయ తయారీ రంగంలో మరో వంద బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని ఆగస్టులో ట్రంప్‌కు కుక్ హామీ ఇచ్చారు. దీంతో ఉబ్బితబ్బిబయిన ట్రంప్ ఆయనకు 24 క్యారట్ల బంగారు స్టాండ్‌పై అమర్చిన ఫలకాన్ని బహుకరించారు. ఆపిల్ సంస్థ చైనాకు చెందిన సరఫరాదారులు, ఫ్యాక్టరీలపై ఆధారపడుతోంది. అది ఉత్పత్తి చేస్తున్న ఐఫోన్లలో చాలా వరకూ చైనాఫ్యాక్టరీలలోనే అసెంబుల్ అవుతున్నాయి. చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడికి ఆపిల్ ఎగుమతులు పెరుగుతున్నాయి.

## వైమానిక శక్తిలో చైనాను అధిగమించిన భారత్

న్యూఢిల్లీ: ప్రపంచ వైమానిక దళాల శక్తిసామర్థ్యాల్లో భారత వాయుసేన సత్తా చాటింది. ఇప్పటివరకు ఆసియాలో అగ్రగామిగా ఉన్న చైనాను వెనక్కి నెట్టి, ప్రపంచంలోనే మూడో అత్యంత శక్తిమంతమైన వైమానిక శక్తిగా అవతరించింది. 'వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడ్రన్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్' తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో ఈ విషయం స్పష్టమైంది.ప్రపంచవ్యాప్తంగా 103 దేశాలకు చెందిన 120 రకాల వైమానిక సేవలను విశ్లేషించి డబ్ల్యూడీఎంఎంఏ ఈ ర్యాంకులను ప్రకటించింది. ఈ జాబితాలో అగ్రరాజ్యం అమెరికా 242.9 ట్రూ వాల్యూ రేటింగ్ స్కోర్‌తో మొదటి స్థానంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. ఆ తర్వాత 114.2 టీవీఆర్ స్కోర్‌తో రష్యా రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక, 69.4 టీవీఆర్ పాయింట్లతో భారత వాయుసేన మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇప్పటివరకు మూడో స్థానంలో ఉన్న చైనా 63.8 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఈ జాబితాలో జపాన్ (58.1), ఇజ్రాయెల్ (56.3), ఫ్రాన్స్ (55.3) వరుసగా ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో నిలిచాయి. మరోవైపు, పాకిస్థాన్ వైమానిక దళం 46.3 రేటింగ్‌తో 18వ స్థానానికి పరిమితమైంది. ఈ తాజా ర్యాంకులు భారత వైమానిక దళం ఆధునికీకరణ, పెరుగుతున్న సామర్థ్యాలకు అద్దం పడుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## పాఠశాలలు, కాలేజీల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలపై నిషేధం



బెంగళూరు: ఆర్‌ఎస్‌ఎస్ వంటి మతతత్వ సంస్థలు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ నియంత్రణలోని ఇతర సంస్థల్లోకి ప్రవేశించకుండా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కర్నాటక మంత్రివర్గం నిర్ణయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర న్యాయ, శాసనసభా వ్యవహారాల మంత్రి హెచ్‌కె పాటిల్ గురువారం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో ఆర్‌ఎస్‌ఎస్ సాగించే కార్యకలాపాలపై నిషేధం విధించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరుతూ ఐటీ–బీటీ మంత్రి ప్రియాంక ఖర్గే లేఖ రాసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులైన కాలేజీలు, పాఠశాలలు, సంస్థల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలా పాలను ఎంత మాత్రమూ అనుమతించరాదని ఖర్గే ఈ నెల 12న ముఖ్యమంత్రికి లేఖ రాశారు. దేశంలోని పిల్లలు, యువత, ప్రజలు మొత్తంగా సమాజం సంక్షేమం దృష్టిలో వుంచుకుని ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వ ఆస్తుల ఆవరణల్లో నిర్వహించే అన్ని రకాల కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో అక్కడి ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్‌పై తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేయాల్సిందిగా చీఫ్ సెక్రటరీని సిద్ధరామయ్య ఆదేశించారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేస్తామని మంత్రి ప్రియాంక ఖర్గే హెచ్చరించారు. తన విభాగంలో కొంతమంది ఉద్యోగులు ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలకు సంస్థ యూని ఫారంలో వెళ్ళారని, త్వరలో వారిని సస్పెండ్ చేస్తామని విలేకర్లకు తెలిపారు. ఇందుకు సంబంధించి పలువురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ ఇంకా ఇటువంటి సంస్థల కార్యకలపాలకు ప్రభుత్వ ఉద్యోగులు హాజరవుతున్నారని అన్నారు.

## గవర్నర్ తీరు రాజ్యాంగ విరుద్ధం



చెన్నై: సిద్ధ యూనివర్సిటీ బిల్లు–2025పై గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యాఖ్యలను తిరస్కరిస్తూ గురువారం తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ఆమోదించింది. ఈ బిల్లుపై గవర్నర్ వ్యాఖ్యలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమిళనాడు సిద్ధ వైద్య విశ్వవిద్యాలయం బిల్లు ఆర్థిక బిల్లు విభాగంలోకి వస్తుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 207(3) ప్రకారం.. అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు గవర్నర్ సిఫారసు అవసరమని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించి, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముసాయిదా బిల్లు రూపొందించిందని తెలిపారు. దీనిని న్యాయశాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి పరిశీలించారని, ఆ తర్వాత బిల్లును గవర్నర్‌కి పంపినట్టు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పద్ధతిని అనుసరించి బిల్లును ఆమోదించడానికి బదులుగా గవర్నర్ బిల్లులోని నిర్దిష్టమైన నిబంధనలపై కొన్ని అభిప్రాయాలను వ్యక్తం చేశారని సీఎం స్టాలిన్ తెలిపారు. బిల్లును ప్రవేశపెట్టినపుడు తన పరిశీలనలను అసెంబ్లీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని చెప్పారని ఆయన అన్నారు. ''రాజ్యాంగం, అసెంబ్లీ విధి విధానాలు, నిబంధనలకు విరుద్ధం. ఒక బిల్లు పరిశీలనలో ఉన్నప్పుడు.. సవరణలను ప్రతిపాదించడానికి, ఆమోదయోగ్యమైన వివరణలు ఇస్తే వాటిని ఉప సంహరించుకోవడానికి లేదా వారు ఆమోదించకపోతే ఓటును డిమాండ్ చేయడానికి అసెంబ్లీ సభ్యులకు మాత్రమే హక్కు ఉంటుంది. ఒక బిల్లును అసెంబ్లీ ఆమోదించే ముందు, దానిపై పరిశీలన సూచించే అధికారం గవర్నర్‌కు లేదు. బిల్లుపై గవర్నర్ నుంచి వచ్చిన పరిశీలనను ఈ సభ ఆమోదించదు" అని స్టాలిన్ పేర్కొన్నారు. ''గవర్నర్ 'పరిశీలన' అనే పదాన్ని ఉపయోగించకుండా 'సముచిత పరిశీలన' అనే పదబంధాన్ని వినియోగించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సముచితం అనే పదానికి అర్థం ఏమిటి? దాని అర్థం అసెంబ్లీ బిల్లును సరైన లేదా తగిన రీతిలో పరిశీలించాలని అర్థం. బిల్లుపై గవర్నర్ సూచన ఆమోదయోగ్యం కాదు. ఇది సభ గౌరవాన్ని అమర్యాద పరచడం. చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి మాత్రమే ఉంటుంది" అని పేర్కొన్నారు.

### హెచ్1బి వీసా రుసుము పెంపుపై
## యుఎస్‌చాంబర్ ఆఫ్ కామర్స్ దావా

హెచ్1బి వీసాల దరఖాస్తుల వార్షిక రుసుము ను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ట్రంప్ యంత్రాంగంపై యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ దావా వేసింది. ఈ రుసుము చట్ట విరుద్ధమని, అమెరికా వ్యాపారాలకు తీవ్ర హాని కలిగిస్తుందని పేర్కొంది. వార్షిక ఖర్చులను గణనీయంగా పెంచాల్సి వస్తుందని, తక్కువ నైపుణ్యం కలిగిన కార్మికులను నియమించాల్సి వస్తుందని వాదించింది. ట్రంప్ కార్యనిర్వాహక శాఖ అధికారాన్ని అధిగమించారని, ఫెడరల్ గవర్నమెంట్ ఏజన్సీలు దానిని అమలు చేయకుండా నిరోధించాలని వాషింగ్టన్ డిసిలో గురువారం చాంబర్ ఆఫ్ కామర్స్ దాఖలు చేసిన వ్యాజ్యంలో కోరింది. అమెరికా పౌరులు కాని వారు ప్రవేశించకుండా అడ్డుకునే అధికారం అధ్యక్షుడికి ఉంది కానీ ఆ అధికారం చట్టానికి కట్టుబడి ఉంటుందని, కాంగ్రెస్ ఆమోదించిన చట్టాలను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంది. టెక్ కంపెనీలు భర్తీ చేయడం కష్టతరమైన అధిక నైపుణ్యం కలిగిన కార్మికుల కోసం హెచ్1బి వీసాలు ఉద్దేశించబడ్డాయని, భారత్‌కు చెందిన టెక్ కార్మికులతో సంబంధం కలిగి ఉంటాయని పేర్కొంది. భారతదేశానికి చెందిన సుమారు మూడొంతుల మంది నైపుణ్యం కలిగిన కార్మికులు ఉంటారని పేర్కొంది. కానీ ఆ వర్గం వెలుపల ఉన్న ఉపాధ్యాయులు, వైద్యులు వంటి క్లిష్టమైన వారు కూడా ఉన్నారని తెలిపింది. రుసుము పెంపు హెచ్1బి వీసాలను నియంత్రించే ఇమ్మిగ్రేషన్ చట్టాలను, వీసాలను ప్రాసెస్ చేయడంలో ప్రభుత్వం చేసే ఖర్చుల ఆధారంగా రుసుములు ఉండాలనే నిబంధనను ఉల్లంఘిస్తున్నాయని దావాలో వాదించింది. అమెరికా కార్మికులకు బదులుగా విదేశాల నుండి చవకగా టెక్ కార్మికులను భర్తీ చేస్తున్నారని ఆరోపిస్తూ.. ట్రంప్ యంత్రాంగం గత నెల హెచ్1బి వీసాల వార్షిక రుసుమును 10,000 డాలర్లు (88లక్షలు) పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రస్తుత వీసా హోల్డర్లకు ఈ రుసుము వర్తించదని పేర్కొంది.

## షట్‌డౌన్ సమయంలో ఉద్యోగులను తొలగించొద్దు

ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగు తున్న సమయంలో ఉద్యోగులను తొలగించేందుకు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ఫెడరల్ జడ్జి అడ్డుకున్నారు. షట్‌డౌన్ కొనసాగినంత కాలం ఉద్యోగులను తొలగించవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించారు. నాలుగు వేల మంది ప్రభుత్వోద్యోగులను తొలగించేందుకు ప్రభుత్వం ఐదు రోజుల క్రితం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలను నిలిపివేస్తూ న్యాయమూర్తి బుధవారం తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. వీటి ప్రకారం ఉద్యోగుల తొలగింపుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. అంతేకాక తొలగింపులను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన రెండు కార్మిక సంఘాలకు చెందిన సభ్యులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకూడదు. ప్రభుత్వం చేపట్టిన చర్యలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని శాన్ ఫ్రాన్సిస్కో జిల్లా కోర్టు న్యాయమూర్తి సుసాన్ ఒన్నే ఇల్‌స్టన్ స్పష్టం చేశారు. చట్టాలు అమలవుతున్న దేశంలో ఇలాంటి పనులు చేయకూడదంటూ ప్రభుత్వంపై అక్షింతలు వేశారు. 'మనకు చట్టాలు ఉన్నాయి. ఇక్కడ జరిగిన పనులు చట్టానికి లోబడి లేవు' అని వ్యాఖ్యానించారు. షట్‌డౌన్ సమయంలో ఉద్యోగులను ఇంటికి పంపడం అసాధారణ చర్య అని అన్నారు. ప్రతిపక్ష పార్టీని అప్రదిష్టపాలు చేయడానికి ఉద్యోగుల తొలగింపును ఓ మార్గంగా ఎంచుకోవడం ప్రభుత్వం చేయాల్సిన పని కాదని చురక వేశారు. కాగా ఉద్యోగుల తొలగింపును వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేసిన రెండు కార్మిక సంఘాల్లో వేలాది మంది సభ్యులుగా కొనసాగుతున్నారు.

## చిరకాల మిత్రుడు రష్యాకు మద్దతుగా ఉండాలన్న ఇమ్రాన్ మసూద్



న్యూఢిల్లీ: రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేస్తుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ తీవ్ర విమర్శలు చేశారు. "ట్రంప్ మనకు తండ్రా ఏంటి మన ప్రధాని మౌనంగా ఉంటే, మనకు అన్నీ ఆయనే చెబుతారా దీని వెనుక ఉన్న రహస్యం ఏంటి" అంటూ ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మసూద్ మాట్లాడుతూ, "రష్యా మన చిరకాల మిత్రుడు. మేం రష్యాకు అండగా నిలుస్తామని ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. ట్రంప్ మనకిస్తేనే మనం రొట్టెలు తింటామా ప్రపంచంలో భారత్ చాలా పెద్ద మార్కెట్, కాబట్టి ట్రంప్ మనల్ని విస్మరించలేరు. ఆయన కేవలం తన ప్రయోజనాల గురించే ఆలోచిస్తారు. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ అమెరికా పాకిస్థాన్‌కు మద్దతిస్తోంది. ఈ పరిణామాలను గమనిస్తే మనకు ఎవరూ లేరని, మనం ఎవరికీ చెందినవాళ్లం కాదని అర్థమవుతుంది" అని అన్నారు.

## వెనిజులాలో వామపక్ష ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర



వెనిజులాలోని వామపక్ష ప్రభుత్వాన్ని కూల్చడానికి అమెరికా అధ్యక్షులు ట్రంప్ కుట్ర పన్నారు. ఇందుకోసం రహస్య కార్యకలాపాలు నిర్వహించడానికి సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ( సిఐఎ)కు ట్రంప్ అనుమతి ఇచ్చారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా తెలిపారు. బుధవారం వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ వెనిజుల నుంచి నేరస్తులను అమెరికాలోకి పంపిస్తున్నారని, మాదక ద్రవ్యాలను సముద్ర మార్గం ద్వారా అక్రమ రవాణా చేసి అమెరికాను అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అందుకే సిఐఎకి అనుమతి ఇచ్చానని చెప్పుకొచ్చారు. అయితే వెనిజులాపై ఆరోపణలకు సంబంధించిన అధారాలను మాత్రం వెల్లడించలేదు. వెనిజులాలో మదురో ప్రభుత్వాన్ని కూలదోయడానికి అమెరికా ప్రయత్నాలను వేగవంతం చేసింది. కరేబియన్ సముద్ర జలాల్లో యుద్ధ నౌకలను, విమానాలను, అణు జలాంతర్గాములను,10 వేల సైన్యాన్ని మోహరించింది. అమెరికా సైన్యం తమ ఓడలపై దాడి చేసిన ఇప్పటివరకు 29 మంది అమాయక మత్స్యకారులను హత్య చేసిందని వెనిజులా అధికారులు వెల్లడించారు. దీనిపై అమెరికాలోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇతర దేశాలపై అమెరికా సైన్యం దాడి చేయాలంటే కాంగ్రెస్ అనుమతి తప్పనిసరని, సైనిక చర్య జరిపిన 48 గంటల్లో అధ్యక్షుడు కాంగ్రెస్‌కు తెలియజేయాలి. కాని ట్రంప్ రాజ్యాంగ విరుద్ధంగా కరేబియన్ సముద్ర జలాల్లో దాడులు జరిపారని ప్రముఖ రాజ్యాంగ న్యాయవాది బ్రూస్ ఫిన్ విమర్శించారు.

## రష్యా చమురు దిగుమతిదార్లపై ఏకపక్ష ఆంక్షలను సహించం




రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న చైనా, భారత్ తదితర దేశాలపై ఆంక్షలు, సుంకాలు విధిస్తామంటూ పదేపదే బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్న అమెరికా తీరుపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. రష్యా నుండి చమురు కొనుగోలు చేయబోమంటూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తమకు హామీ ఇచ్చారని, ఈ విషయంలో చైనా కూడా తొందరలోనే నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ గురువారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తావనకు రాగా..అమెరికా తీరుపై జియాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్ష ఆంక్షలను సహించే ప్రసక్తే లేదని, తీరు మారకపోతే ప్రతి తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు. రష్యా నుండి చమురు దిగుమతి చేసుకోవడాన్ని సమర్థించుకున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతులు చట్టబద్ధమైనవని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి ఉండదన్నారు. అమెరికా వైఖరి ఏకపక్ష బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఆర్థికపరమైన ఒత్తిళ్లకు గురిచేడమే అమెరికా ఉద్దేశ్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఒంటెద్దు పోకడల వల్ల అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పారిశ్రామిక, సరఫరా గొలుసుల భద్రత, సుస్థిరతకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. రష్యాతో సహా పలు ప్రపంచ దేశాలతో చైనా సాధారణ వాణిజ్య, ఇంధన సహకారాన్ని కొనసాగిస్తోందని, ఇది పూర్తి చట్టబద్ధమైనదని జియాన్ స్పష్టం చేశారు.

## బీహార్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

న్యూఢిల్లీ : బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకంపై విపక్ష మహా గట్‌బంధన్(ఇండియా బ్లాక్)లో ఇప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ 15 మందికి పైగా పేర్లతో తొలి జాబితాను విడుదల చేసింది. తొలి దశ పోలింగ్ నామినేషన్ల స్వీకరణకు నేడే చివరి తేదీ. అయినప్పటికీ మహా గట్‌బంధన్‌లో సీట్ల పంపకం కొలిక్కి రాకపోవటం, కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించటం ఆసక్తికరంగా మారింది. తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపే ప్రకటనను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ ద్వారా వెల్లడించింది. గోపాల్ గంజ్, అమర్‌పూర్, బెగుసరాయ్, సుల్తాన్‌గంజ్, కుటుంబ, వసీర్‌గంజ్, నలంద, ఔరంగబాద్, రాజాపకడ్, బచ్వర్, బారాబిగా, ముజఫర్‌పూర్, గోవింద్‌గంజ్, రోసెరా, లఖిసరాయ్, బికర్మ్ వంటి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్టుగా తెలుస్తున్నది. మహాగట్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్‌లు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ మొత్తం 60 స్థానాలో కోసం పట్టుబడుతున్నది. కానీ ఆర్జేడీ 50 సీట్లను మాత్రమే ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నది. తాను గెలిచే స్థానాలను విడిచిపెట్టుకోవటానికి ఆర్జేడీ ఏ మాత్రమూ సిద్ధంగా కనబడటం లేదు. ఈ నేపథ్యంలో సీట్ల పంపకంలో ఏకాభిప్రాయం సాధించేందుకు కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనేతల మధ్య చర్చలు నడుస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు ఆర్జేడీ అగ్రనేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో ఫోన్‌లో మాట్లాడరని పార్టీ వర్గాలు తెలిపాయి. సీట్ల పంపకంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు నిర్ణయించినట్టు తెలుస్తున్నది. ఇక కాంగ్రెస్ చెప్పినట్టుగానే 61 స్థానాలు ఇవ్వటానికి ఆర్జేడీ సిద్ధమైనా.. హస్తంపార్టీ పట్టుబడుతున్న కొన్ని కీలక నియోజకవర్గాల విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం.

2020 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 70 స్థానాల్లో పోటీ చేసిన విషయం విదితమే. ఈ సారి ఆ సీట్ల సంఖ్య తగ్గనున్నట్టు తెలుస్తున్నది. ఇటు సీట్ల కేటాయింపుపై ఏకాభిప్రాయం రాకముందే ఆర్జేడీ కీలక నేత బుధవారం రాత్రి నామినేషన్ దాఖలు చేయటం, అనంతరం కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించటం జరిగాయి.

## సీనియర్ ఐపీఎస్ ఇంట్లో గుట్టులుగా నోట్ల కట్టలు..

పంజాబ్: కింది స్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్‌లు తప్పడుగులు వేస్తున్నారు. ప్రజల హితం కోసం పని చేయాల్సిన వారు లంచాలు మేస్తూ.. అందినకాడికి దండుకుంటున్నారు. తాజాగా పంజాబ్ రాష్ట్రంలోని రోపర్ రేంజ్ డీఐజీ, ఐపీఎస్ హర్‌చరణ్ సింగ్ భుల్లర్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఓ కేసులో ఫిర్యాదుదారుడి నుంచి లంచం డిమాండ్ చేయగా.. ఆ విషయం కాస్త సీబీఐకి చేరింది. ఈ క్రమంలోనే గురువారం రాత్రి డీఐజీ హర్‌చరణ్ సింగ్ భుల్లర్ ఇంటితో పాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలో సీబీఐ అధికారులు తనిఖీలు చేపట్టగా.. గుట్టలు గుట్టలుగా కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. అది చూసిన సీబీఐ అధికారులకు మతిపోయింది. భారీగా విలువైన వివిధ దేశాల వాచ్‌లతో పాటు భారీ ఎత్తున బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. ప్రస్తుతం రోపర్ రేంజ్ డీఐజీగా పనిచేస్తున్న హర్‌చరణ్ సింగ్ భుల్లర్ ఓ ప్రైవేట్ వ్యక్తితో కలిసి లంచం తీసుకున్న కేసులో అరెస్టు చేసినట్లుగా సీబీఐ అధికారులు ధృవీకరించారు. ఓ కేసు విషయంలో ఫిర్యాదుదారుడి నుంచి రూ.8 లక్షలు డిమాండ్ చేసినట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. అయితే, చండీగఢ్‌లోని సెక్టార్ 21లో డీఐజీ తరపున లంచం తీసుకొంటున్న వ్యక్తిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లుగా పేర్కొన్నారు. అనంతరం డీఐజీని అదుపులోకి తీసుకుని చండీగఢ్, పంజాబ్‌లలోని అతడి ఇళ్లలో సీబీఐ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ రెయిడ్స్‌లో రూ.5 కోట్లకు పైగా నగదుతో పాటు కిలోన్నర బంగారు ఆభరణాలు, స్థిర ఆస్తులకు సంబంధించిన పత్రాలు, మెర్సిడెజ్, ఆడి వంటి ఖరీదైన రెండు కార్లు, 22 విదేశీ లగ్జరీ వాచ్‌లు, లాకర్ తాళాలు, 40 లీటర్ల దిగుమతి చేసిన లిక్కర్ బాటిళ్లు, పలు ఆయుధాలను అధికారులు సీజ్ చేశారు.

## ప్రశాంత్ కిషోర్‌పై బీజేపీ నేతల వ్యంగ్యాస్త్రాలు



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ (పీకే) ప్రకటించడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నిర్ణయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఘాటుగా స్పందించారు. "యుద్ధం ప్రారంభం కాకముందే సేనాని పారిపోయాడు. ఇక సైన్యం పరిస్థితి ఏంటి?" అంటూ ఆయన పీకేను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు పాట్నా చేరుకున్న అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పీకే నిర్ణయం, ఆయన పార్టీ భవిష్యత్తుపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతకుముందు రోజు, తాను ఎన్నికల బరిలో నిలబడటం లేదని ప్రశాంత్ కిషోర్ ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత పనులపైనే పూర్తిగా దృష్టి సారించాలని జన్ సూరజ్ నిర్ణయించిందని, అందుకే తాను పోటీకి దూరంగా ఉంటున్నానని ఆయన తెలిపారు. ఇదే సమయంలో, బీహార్‌లో అధికార ఎన్డీయే ఓటమి ఖాయమని పీకే జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ తిరిగి రాలేరని, ఆయన నేతృత్వంలోని జేడీయూ 25 సీట్లు గెలవడం కూడా కష్టమేనని అన్నారు. తమ పార్టీకి 150 సీట్ల కంటే తక్కువ వస్తే అది ఓటమి కిందే లెక్క అని ఆయన పేర్కొన్నారు.

## అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలో బీహార్ ఎన్నికల్లో మరో కొత్త ఫ్రంట్



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ ఓకీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రెండు ఇతరపార్టీలతో కలిసి కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో బీహార్ రాజకీయాల్లో మరో కొత్త ఫ్రంట్ ఆవిర్భవించినట్లయింది. కిషన్ గంజ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఈ పొత్తు వివరాలను వెల్లడించారు. ఆజాద్ సమాజ్ పార్టీ, స్వామి ప్రసాద్ మౌర్యకు చెందిన రాష్ట్రీయ శోషిత్ సమాజ్ పార్టీలతో కలిసి తమ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. మతతత్వ శక్తులను నిలువరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఇమాన్ పేర్కొన్నారు. ఈ కూటమిలో భాగంగా సీట్ల పంపకాలపై కూడా స్పష్టతనిచ్చారు. మొత్తం మీద ఏఐఎంఐఎం 35 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుండగా, ఆజాద్‌సమాజ్ పార్టీకి 25సీట్లు, రాష్ట్రీయ శోషిత్ సమాజ్ పార్టీకి 4 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయిందని, త్వరలోనే వారి పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని ఆయన వివరించారు.

## సంపాదకీయం

# చైనా ఉన్నతిని గుర్తిస్తున్న ప్రపంచం

చైనా, యావత్ ప్రపంచ దేశాలూ అసాధారణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సి.పి.ఐ(యం) ప్రతినిధి బృందం చైనాలో పర్యటించింది. ఆరుగురు ప్రతినిధులతో కూడిన మా బృందం సెప్టెంబరు 23 నుండి 30 వరకు ఆ దేశ రాజధాని బీజింగ్‌తో పాటు హుబెయీ, ఝెజియాంగ్ ప్రావిన్స్‌లను సందర్శించింది. నేను 40 ఏళ్ళ క్రితం, 1985లో తొలిసారిగా చైనాలో జరిగిన అంతర్జాతీయ యువజన సదస్సుకు హాజరయ్యాను. ఈ శతాబ్దపు తొలి దశాబ్దంలో మరలా చైనాలో అడుగు పెట్టిన నేను ఆ దేశంలో చోటు చేసుకున్న మార్పులు చూసి ఆశ్చర్యపోయాను. బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్‌లో 'నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' (జాతీయ కళా ప్రదర్శనా వేదిక) పేరిట భూగర్భంలో నిర్మించిన సాంస్కృతిక రంగస్థల సమాహార వేదిక ఆసియాలోనే అతి భారీ కట్టడంగా పేరొందింది. స్థానికంగా ఈ కాంప్లెక్స్‌ను 'జెయింట్ ఎగ్'గా పిలుచుకుంటారు. అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో ఒకేసారి నాలుగైదు భారీ ఇవెంట్లు నిర్వహించుకోవచ్చు. మౌళిక సౌకర్యాల అభివృద్ధిలోని సృజనాత్మకత, సాంస్కృతిక వైభవాలకు ఇది అద్దం పడుతుంది. గతంలో పర్యటించినప్పుడు ఇక్కడ చుట్టు పక్కల పరికిస్తూ ఉండిపోయాను. ఈసారి మాత్రం వయోలిన్, గిటార్‌ల వీనుల విందైన కచేరీని అస్వాదించాం. 2021 నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళు అయ్యింది. ఈ శత వార్షిక సంబరాల్లో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ అమలు చేసిన భారీ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 80 కోట్ల ప్రజానీకాన్ని చైనా పైకి తీసుకు వచ్చింది. ఈ స్ఫూర్తితోనే కేరళలో సి.పి.ఐ(యం) నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం కూడా దుర్భర దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను పైకి తీసుకురావడానికి వివిధ అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవడం సందర్భోచితమని భావిస్తున్నాను. ఈ ఏడాది నవంబర్ నాటికి మన దేశంలో దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలుస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జులై 15న బీజింగ్‌లో ఒక మ్యూజియమ్ ఏర్పాటు చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒక దేశ చరిత్రను, పార్టీ చరిత్రను సునిశితంగా ఎలా ప్రదర్శించవచ్చనే దానికి మ్యూజియమ్‌ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన కాలం నుండి ఆధునిక కాలం వరకూ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్లు డిజిటల్ రూపంలో ప్రదర్శించారు. చైనాను సామ్రాజ్యావాద, వలస పాలన నుండి విముక్తి చేసేందుకు సాగించిన పోరాటాన్ని, వివిధ దశలలో అనుసరించిన వ్యూహాలను, ఎత్తుగడలను ఆది నుండి తుది వరకు సచిత్ర రూపంలో ప్రదర్శించారు. మావో జెడాంగ్ నాయకత్వం.. కుమింటాంగ్‌తో పొత్తు, 1927 తర్వాతి కాలం నాటి చీలిక, పోరాటాలు, లాంగ్ మార్చ్, ఆశేష త్యాగాలు, సమరశీల పోరాటాల ద్వారా సాధించిన విప్లవ విజయం, డెంగ్ జియావో పింగ్ నాయకత్వాన చేపట్టిన ఆధునీకరణ చర్యలు, జియాంగ్ జెమిన్, హుజింటావో నాయకత్వాన కొనసాగిన ఆధునీకరణ పర్వం, 2012 నుండి సీ జిన్‌పింగ్ నాయకత్వాన పార్టీ, దేశం పురోగమిస్తున్న వర్తమాన దశను ఇందులో పొందుపరిచారు. ఈ మ్యూజియంలో 4,548 వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. కార్ల్‌మార్క్స్ బ్రసెల్స్ నోట్‌బుక్, చైనా రిపబ్లిక్‌ను ప్రకటించిన రోజున మావో ధరించిన కోటు, టోపీ, మావో చేతి రాత ప్రతులు, కమ్యూనిస్టు ప్రణాళికను చెన్ వాంగ్డా చైనా భాషలోకి అనువదించిన ప్రతి, లాంగ్ మార్చ్ సందర్భంగా ధరించిన బెల్ట్‌లు, చైనా సైన్యం అమెరికా 31వ పదాతి దళాన్ని ఓడించి కైవసం చేసుకున్న అమెరికన్ జాతీయ జెండా వంటివి చూశాం.మా పర్యటన సందర్భంగా అనేక ద్వైపాక్షిక చర్యలు చోటు చేసుకున్నాయి. అన్నింటిలోకి చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు 'లీ షులేరు' నాయకత్వాన ఉన్న ప్రతినిధి బృందంతో సాగిన చర్యలు ప్రముఖమైనవి. చైనా కమ్యూనిస్టు పార్టీ - సి.పి.ఐ.(యం), ఇరు పార్టీల మధ్య ఉన్న దీర్ఘకాలిక ధృఢ సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఈ చర్చల్లో వచ్చింది. ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ దేశాల మీద, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది దేశాల మీద తన ఆధిపత్యాన్ని రుద్దడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఇరు పార్టీలూ గమనంలో ఉంచుకుని, ఈ ప్రయత్నాలను నిలవరించడానికి భుజం భుజం కలిపి నిలబడాలన్న ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సందర్భంగా తియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్స్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన విషయాన్ని గమనంలోకి తీసుకున్నది. భారత్ చైనా దేశాల మధ్య రాయబార సంబంధాలు నెలకొని 75 ఏళ్లు కావొస్తున్న సందర్భం ఇది. షాంఘై కోఆపరేషన్ వేదికతో పాటు బ్రిక్స్ కూటమిలో కూడా రెండు దేశాలూ వాటి వంతు పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే కాలంలో భారత్, చైనాలు వంతుల వారీగా బ్రిక్స్ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించనున్నాయి. భారత్ %-% చైనాలు చర్చల ద్వారా రెండు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం ఇరు దేశాలకూ లాభదాయకం కావడంతో పాటు ప్రపంచ శాంతికి, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది కాబట్టి ఇరు దేశాలూ సరిహద్దుల వద్ద నెలకొన్న ఉద్రిక్తతలను ఉపశమింపచేయడానికి ఓపికగా కృషి చేయాలని ఇరు పార్టీల ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. వేం ఈ పర్యటనలో ఉన్న సందర్భంలోనే ఆ దిశగా ఆశాజనకమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇందులో భాగంగానే చైనా-భారత్‌ల మధ్య ప్రత్యక్ష విమానయానానికి ఇరు దేశాలూ అంగీకారానికి వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల మీద టారిఫ్ ఉగ్రవాదంతో ఎడాపెడా దాడులు చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నాడు. చైనా మాత్రం తొణుకూబెణుకూ లేకుండా అమెరికాను ప్రతిఘటిస్తూ తమ దేశ ప్రయోజనాల కోసం నికరంగా నిలబడింది. చైనా పటిష్ట ఆర్థిక వ్యవస్థ, చైనా కమ్యూనిస్టు పార్టీ రాజకీయ దృక్పథం ఇందుకు ఎంతగానో తోడ్పడ్డాయి.

# మావోల లొంగుబాటులో భిన్నస్వరాలు

భారతదేశంలో మావోయిస్టు ఉద్యమం దశాబ్దాలుగా రక్తపాతానికి, అస్థిరత్వానికి చిహ్నంగా నిలిచింది. 1967లో నక్సల్‌బరీ తిరుగుబాటుతో మొదలైన ఈ సాయుధ పోరాటం, దేశంలోని అనేక ప్రాంతాలను అస్తవ్యస్తం చేసింది. కానీ, 2025 అక్టోబర్‌లో జరిగిన వరుస సరెండర్లు ఈ ఉద్యమానికి ముగింపు దశ వచ్చినట్టు సూచిస్తున్నాయి. మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు (అలియాస్ భూపతి, సోనూ) మహారాష్ట్రలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోవడం, ఆయనతో పాటు 60 మంది కేడర్ సరెండర్ చేయడం ఒక మైలురాయి. ఇది కేవలం ఒక సంఘటన కాదు. మావోయిజంలో అంతర్గత విభేదాలు, ప్రభుత్వ ఒత్తిడి, సమాజ మార్పులు అన్నీ కలిసి సృష్టించిన పరిణామమే ఈ లొంగుబాటు. ఈ సరెండర్లు మావోయిస్టు పార్టీకి గట్టి దెబ్బ. కానీ, ఈ లొంగుబాటు దీర్ఘకాలిక ఉద్యమానికి,విరామమా !? లేక వ్యూహాత్మక వెనకడుగా!? అనేది విశ్లేషించాల్సిన అంశం. మల్లోజుల వేణుగోపాల్ సరెండర్ ఒక చారిత్రక సంఘటన. 70 ఏళ్ల వయస్సున్న అగ్రనేత. పార్టీ వ్యవస్థాపక సభ్యుడు.పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు. ఆయన వ్యూహకర్తగా పేరుపొందాడు. రెండు నెలల క్రితం వరకు పార్టీ అధికారిక ప్రతినిధిగా పనిచేశాడు. గడ్చిరోలి పోలీసు హెడ్‌క్వార్టర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన తుపాకీని సీఎం చేతికి అప్పగించి, రాజ్యాంగాన్ని అందుకున్నాడు. 7 ఏకే-47లు, 6 ఎస్ఎల్ఆర్‌లు, 6 ఇన్సాస్ రైఫిళ్లతో సహా 54 ఇతర ఆయుధాలు ప్రభుత్వానికి అప్పగించారు. ఇది మావోయిస్టు చరిత్రలో మొదటిసారి ఒక సీఎం ముందు అగ్రనేత సరెండర్ అవడం. సీఎం ఫడ్నవీస్ దీనిని "మావోయిజం వెన్ను విరిగింది" అని వ్యాఖ్యానించారు. మిగిలిన కేడర్ కూడా త్వరలో లొంగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో మావోయిజం దాదాపు అంతమైందని, కేవలం ఒక కంపెనీ (10 మంది) తో మాత్రమే మిగిలి ఉందని చెప్పారు. నెల రోజులుగా పోలీసుల సంప్రదింపులు, ఆపరేషన్లు ఈ ఫలితానికి కారణమని పేర్కొన్నారు. ఈ సరెండర్ వెనుక అంతర్గత విభేదాలు స్పష్టం. సెప్టెంబర్‌లో 'అభయ్' పేరిట వచ్చిన లేఖలో మావోయిస్టులు ఆయుధాలు వీడటానికి సిద్ధమని, దీర్ఘకాలిక సాయుధ పోరు పొరపాటని పేర్కొన్నారు. ఒక నెల సీజ్‌ఫైర్ ప్రతిపాదన కూడా చేశారు. ఇది పార్టీలో కలకలం రేపింది. కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణ రెడ్డి (అధికార ప్రతినిధి) దీనిని తప్పుపట్టి లేఖ విడుదల చేశారు. కానీ ఆయన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. మల్లోజుల పార్టీ వ్యూహంలో లోపాలున్నాయని, తాను భాగస్వామినని పేర్కొంటూ పొలిట్‌బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశాడు. ఈ లేఖలు సరెండర్‌కు సంకేతాలిచ్చాయి. పోలీసులు ఈ సంకేతాలను పసిగట్టి, వేణుగోపాల్ సోర్స్‌ను పట్టుకుని రాయబారం నడిపారు. ఆయన సీఎం ముందు మాత్రమే సరెండర్ అవుతానని షరతు పెట్టడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో ఆయన భార్య తారక్క గడ్చిరోలిలో సరెండర్ అయింది. ఇటీవల మల్లోజుల కోటేశ్వరరావు భార్య సుజాత తెలంగాణలో లొంగిపోయింది. కోటేశ్వరరావు 2011లో ఎన్‌కౌంటర్‌లో మరణించారు. వేణుగోపాల్ ఆయన రెండో అన్న. తెలంగాణకు చెందిన వేణుగోపాల్ లొంగుబాటుకు మహారాష్ట్రను ఎంచుకోవడం ఆసక్తికరం. సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ, మహారాష్ట్ర ప్రభుత్వం సరెండర్ అయినవారికి ఉద్యోగాలు, నివాసం, సదుపాయాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. లాయిడ్ స్టీల్ కంపెనీ లొంగిపోయిన మావోయిస్టులకు ఉద్యోగాలు ఇస్తుంది, ఇప్పటికే 70 మంది పనిచేస్తున్నారు. తాజాగా సరెండర్ అయినవారికి 6 నెలలు వృత్తి పరంగా శిక్షణ ఇచ్చి, షేర్‌హోల్డర్లుగా చేస్తామని కంపెనీ ప్రతినిధి ప్రభాకరన్ తెలిపారు. ఇది ప్రభుత్వ రీహాబిలిటేషన్ పాలసీల విజయాన్ని సూచిస్తుంది. కానీ విమర్శకులు ఇది తాత్కాలిక ఆకర్షణ మాత్రమేనని అంటున్నారు. లొంగిపోయినవారు సమాజంలో పూర్తిగా సమైక్యమవుతారా లేక పాత ఇడియాలజీకి తిరిగి వెళ్తారా అనేది ప్రశ్న. వేణుగోపాల్ 45 ఏళ్ల పార్టీ ప్రస్థానం ఆసక్తికరం. 1956లో తెలంగాణ పెద్దపల్లిలో జన్మించిన ఆయన, తండ్రి వెంకటయ్య ప్రభావంతో నక్సల్ బాట పట్టాడు. అన్న కోటేశ్వరరావు (కిషన్‌జీ) తర్వాత పీపుల్స్ వార్‌లో చేరాడు. 1981లో ఫుల్‌టైమర్‌గా అజ్ఞాతంలోకి వెళ్లాడు, 1992లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రెటరీగా, 2007లో పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎదిగాడు. 2011లో చెరుకూరి రాజ్‌కుమార్ (ఆజాద్) మరణం తర్వాత అధికార ప్రతినిధిగా పనిచేశాడు. తల్లి 2022లో మరణించినా అంత్యక్రియలకు రాలేదు. ఇప్పుడు సరెండర్ చేయడం మావోయిజం ఆదర్శాల ఆచరణలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఈ సరెండర్ తర్వాత వరుస పరిణామాలు జరిగాయి. తెలంగాణలో మావోయిస్టు తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ బండి ప్రకాశ్ (అలియాస్ ప్రభాత్) డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయాడు. 40 ఏళ్లకు పైగా దండకారణ్యంలో ఉన్న ఈ బెల్లంపల్లి వాసి, తీవ్ర అనారోగ్యం కారణంగా పార్టీ వీడాడు. మావోయిస్టు అనుబంధ సంస్థ సింగరేణి కార్మిక సమాఖ్యలో మాజీ కార్యదర్శి అయిన ప్రకాశ్, మల్లోజుల వేణుగోపాల్ ఆయుధాలు వదులుకోవాలన్న వాదనను సమర్థించాడు. ఇది పార్టీలో అనారోగ్యం, వయస్సు సమస్యలు సరెండర్లకు కారణమవుతున్నాయని చూపిస్తుంది. మరోవైపు, ఛత్తీస్‌గఢ్‌లో 50 మంది మావోయిస్టులు ఉత్తర బస్తర్ అడవుల నుంచి కాంకేర్ జిల్లాలోని కామ్‌తేరా బీఎస్ఎఫ్ క్యాంపుకు చేరుకున్నారు. వీరిలో డీకేఎస్‌జడ్సీ సభ్యుడు రాజ్‌మన్ (కందగట్ల యాదగిరి), మిలిటరీ చీఫ్ రాజు సలామీ (శివప్రసాద్) సహా 32 మహిళలు ఉన్నారు. 49 ఆయుధాలతో వచ్చిన వీరిలో ఒక రీజనల్ కమిటీ సభ్యుడు, 5 వ, డివిజన్ కమిటీ సభ్యులు, 21 ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సమక్షంలో వీరు సరెండర్ అవుతారని అంచనా. ఆశన్న (తక్కళ్లపల్లి వాసుదేవరావు), రనిత టీమ్ కూడా 50-70 మందితో సరెండర్ అవుతారనే ఊహాగానాలు ఉన్నాయి. ఇది జరిగితే, మావోయిస్టు చరిత్రలో అతిపెద్ద సరెండర్ అవుతుంది, 100-120 మంది లొంగిపోవచ్చు. ప్రధాన మీడియాలో ఈ సరెండర్లపై మిశ్రమ స్పందనలు వచ్చాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా దీనిని "50 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం ముగింపు" అని వర్ణించింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ "రాజకీయ-ఆదర్శవాద విజయం" అని పేర్కొంది. హిందూ పత్రిక వేణుగోపాల్ సరెండర్‌ను "పెద్ద దెబ్బ" అని చెప్పింది. ది ప్రింట్ ఆయన టెక్ సావీ, అగ్రనేత అయినా సరెండర్ చేయడాన్ని విశ్లేషించింది. కొంతమంది విమర్శకులు మావోయిజం "మాసెస్ నుంచి అన్యాయం" అని, పార్టీలో వెస్టెడ్ ఇంటరెస్ట్స్ ఉన్నాయని చెప్పారు.సోషల్ మీడియాలో (%శ%) కూడా హల్‌చల్. ఒక పోస్ట్ "మహారాష్ట్ర నక్సల్ ఫ్రీ" అని ప్రశంసించింది. మరొకటి అమిత్ షా వాగ్దానాన్ని గుర్తుచేసింది. కానీ కొన్ని పోస్టులు మావోయిజం ముగియడాన్ని సందేహించాయి, ప్రభుత్వ ఒత్తిడిని విమర్శించాయి. గణాంకాల ప్రకారం, 2025లో 1040 మావోయిస్టులు సరెండర్ చేశారు, గత ఏడాది 881తో పోలిస్తే పెరిగింది.రెండు రోజుల్లో 258 మంది లొంగిపోయారు. మావోయిజం 11 జిల్లాలకు పరిమితమైంది, మూడు మాత్రమే తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో 836 అరెస్టులు, 1639 సరెండర్లు జరిగాయి. ప్రభుత్వం 2026 నాటికి మావోయిజం అంతం చేస్తామని వాగ్దానం చేసింది. కానీ విమర్శనాత్మకంగా చూస్తే, సరెండర్లు పెరిగినా, మూల కారణాలు (పేదరికం, అసమానతలు) పరిష్కరించకపోతే ఉద్యమం మళ్లీ తలెత్తవచ్చు. అంతర్గతంగా పార్టీ "మాసెస్ నుంచి దూరమైంది" అని వేణుగోపాల్ చెప్పాడు. రీహాబిలిటేషన్ పాలసీలు బలోపేతం చేయాలి.లేకపోతే ఇవి తాత్కాలిక విజయాలుగా మిగిలిపోతాయి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మూడో తెలుగు రచయిత రావూరి భరద్వాజ. ఆయన కన్నా ముందు ఈ అవార్డు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు, డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ అవార్డు లభించింది. భరద్వాజ 2011లో త్రిపురనేని గోపీచంద్ పురస్కారాన్ని, 2009లో లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని, 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు.రావూరి భరద్వాజ (జూలై 5, 1927- (అక్టోబరు 18, 2013) తెలుగు లఘు కథా రచయిత, నవలా రచయిత, రేడియోలో రచయితగా పేరు తెచ్చు కున్నారు. గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత. రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మకథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచించారు. ఈయన బాల సాహిత్యంలో కూడా విశేషకృషి సలిపారు. సినీ పరిశ్రమలో తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్ళు నవల భరద్వాజ యొక్క ఉత్కృష్ట రచనగా పరిగణింపబడుతుంది. ఆయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన. తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడాయన. ఆడంబ రాలు లేని సాధారణ జీవితం ఆయనది. భరద్వాజకు దిగువ మధ్యతరగతి, పేదప్రజల భాషపై గట్టిపట్టు ఉంది. ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువు కున్నారు. ఆ తరువాత కాయకష్టం చేసే జీవితాన్ని ప్రారంభించారు. చిన్న తనంలో పొలాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించే వారు. అప్పుడే పల్లె ప్రజల భాష, యాస, ఆవేశాలు, ఆలోచనలు, కోపాలు, తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగించుకున్నారు. 2013 అక్టోబరు 18న రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు. రావూరి 1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు (నాటి హైదరాబాదు సంస్థానంలోని) గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. తొలి నాళ్ళలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం ఎక్కువగా ఉండేది. యుక్త వయసులోనే తెనాలిచేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేయటం ప్రారంభించారు. 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదక వర్గంలో చేరారు. 1948లో దీనబంధు వారపత్రికకు బాధ్యులుగా ఉన్నారు. జ్యోతి,సమీక్ష, అభిసారిక, చిత్రసీమ, సినిమా, యువ పత్రికల్లో 1959వరకు కొన్నాళ్ళు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్‌మన్‌గా పని చేశారు. అక్కడ యజమాని అమానుషత్వాన్ని భరించలేక రాజీనామా చేసి కొన్నాళ్ళపాటు ఖాళీగా ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో 1959లో



ప్రూఫ్ రీడింగ్ కళాకారునిగా చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు. రావూరి భరధ్వాజ గురించి చాలాకాలం పరిశోధన చేసి, రచనల గురించి సమగ్రమైన పరిశీలన చేసిన బొగ్గుల శ్రీనివాస్ ప్రకారం భరధ్వాజ సుమారు 187 పైగా పుస్తకాలను వెలువరించారు, 500 పైగా కథలను 37 సంకల నాలుగా, 19 నవలలు, 10 నాటకాలు వ్రాశారు. భరద్వాజ తన తొలి కథ ఒకప్పుడును 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం మెండుగా ఉంది. చలాన్ని అనుకరిస్తూ ఈయన అనేక సెక్సు కథలు వ్రాశారు. త్వరలోనే సెక్సు కథలు వ్రాయటంలో అందెవేసిన చెయ్యి అనిపించుకున్నారు. అనేక పత్రికలు ఆ వ్యాసంగంలో ఈయన్ను ప్రోత్సహించాయి. ఏ మాత్రం సంకోచం, జంకు లేకుండా జీవనోపాధికై ఆయన అనేక కథలు వ్రాశారు. 1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. నాలోని నీవు, అంతరంగిణి, ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం వంటి కవితా సంకలనాలు రచించారు. భరద్వాజ రచించిన కౌముది, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాద మైంది. ఆత్మగతం, బానుమతి, దూరపు కొండలు, జీవనాడి, మనోరత్నం, నీరు లేని నది, సశేషం, స్వప్న సీమలు, స్వర్ణ మంజరి వంటి 11 నాటకాలు రచించారు. బాల సాహిత్యానికి సంబంధించి 33 పుస్తకాలు రచించారు. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ శైలిసరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయటంలో రావూరి భరద్వాజకు ఉన్న ప్రజ్ఞ అద్భుతమైనది. రావూరి భరద్వాజ పేరు ప్రఖ్యాతులు తెచ్చిన రచనల్లో ముఖ్యమైనది, చలనచిత్ర పరిశ్రమను వస్తువుగా చేసుకొని తెలుగులో వెలువడిన మొట్ట మొదటి నవల పాకుడు రాళ్ళు. భరద్వాజ దీనికి మాయ జలతారు అని నామకరణం చేశారు. అయితే శీలా వీర్రాజు పాకుడురాళ్లు అనే పేరు పెట్టాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మల ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ తాను అంతకు ముందే రాసిన 'పాలపుంత' అనే ఓ పెద్ద కథని పాకుడురాళ్లు నవలగా రాశారు. మూడు సంవత్సరాల పాటు కృష్ణా పత్రికలో ధారావాహికగా వెలువడిన పాకుడురాళ్లు నవలపై శ్రీకృష్ణదేవ రాయ, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం. రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1987లో జవర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, 1991లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి గౌరవించాయి. 1980లో కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వవిద్యాలయం,1983లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది. 1987లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు,1987లో తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు, 1997లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం, 2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు, 2008లో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం, (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు), 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు లభించాయి. 2012లో జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# ధన త్రయోదశి తో దీపారాధనకు శ్రీకారం

దీపావళి పండగ సందర్భంగా వరుసగా ఐదు రోజులు పర్వదినాలుగా భావించ బడుతున్న క్రమంలో మొదటిదైన ధన త్రయోదశి ప్రాముఖ్యతను సంత రించుకున్నది. ఆది వైద్యుడైన ధన్వంతరి జయంతి కావడం చేత ధన్వంతరి త్రయోదశిగా భావిస్తారు. అందుకే వైద్యులు ఘనంగా పూజిస్తారు. మహావిష్ణువు వామనావతారం ధరించి, బలిచక్రవర్తిని పాతాళానికి అణగదొక్కిందీ ఈరోజేనని ప్రతీతి. అందుకే 'త్రివిక్రమ త్రయోదశి'గా పిలవడమూ పరిపాటి. ఈ రోజుకు ధన్వంతరీ త్రయోదశి, యమ త్రయోదశి, కుబేర త్రయోదశి, ఐశ్వర్య త్రయోదశి వంటి పేర్లూ ఉన్నాయి. 'అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. అకాల మత్యుభయాలు లేకుండా, సిరి సంపదలతో విలసిల్లాలి' అనే శుభాకాంక్షలకు నేపథ్యమే ధనత్రయోదశి పర్వదినం. సంపదలతో తుల తూగడానికి లక్ష్మీదేవినీ, సంపూర్ణ ఆరోగ్యంకోసం ధన్వంతరినీ, సుస్థిర ఆర్థిక వృద్ధికి కుబేరుణ్నీ, అపమృత్యు బాధలు తొలగడానికి యమధర్మరాజును వివిధ రీతుల్లో ధన త్రయోదశినాడు పూజించడం సాంప్రదాయం.గుజరాతీయులకు సంవత్స రాది. అమావేర్ జ్యోతిషీ త్రయోదశిగా పేర్కొంది. అనగా పదమూడవ తిథి, పాశ్చాత్యులు పదమూడవ సంఖ్య మంచిది కాదని భావిస్తుండగా, హిందువులు మాత్రం మంచి రోజుగా తలుస్తారు. ధన త్రయోదశిని గుజరాతీయులు "ధన్ తేరస్" అని పిలుస్తారు. పొరుగు వారైన మహారాష్ట్రులు ధన త్రయోదశిని గొప్పగా జరుపు కుంటారు. ఆంధ్రావనిలోనూ పవిత్రమైన దినంగా ఆచరిస్తారు. ఈరోజు తమ ఇళ్ళను శుభ్ర పరుస్తారు. అలికి, కడిగి, ఇళ్ళముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దుతారు. శుచిగా, శుభ్రంగా ఉంచితే లక్ష్మీదేవి తమ ఇంటికి రాగలదని విశ్వాసం. ఈనాటి నుండి దీపాలను వెలిగించడం ప్రారంభం అవుతుంది. ఈనాడు అభ్యంగన స్నానం చేసి, మంచి బట్టలు వేసుకుని, సుగంధ ద్రవ్యాలు రాసుకుని, ధన పూజ చేస్తారు. ఇంట్లో ఉన్న బంగారు, వెండి వస్తువులను పాలతో కడుగుతారు. శుభ్రంగా పూజా స్థలంలో ఉంచుతారు. షావుకార్లు వ్యాపారులు ఈదినం తమ సరుకుల నిలువ, రొక్కం నిలువ సరి చూసుకుని, లక్ష్మీ పూజ చేస్తారు.గుజరాత్, మహారాష్ట్రలలో, మాళవదేశంలో పండగ ఆచరణ అనాదిగా ఉంది. దీపావళి నుండి కొత్త ఖాతాలు, లెక్కలు ప్రారంభిస్తారు. వర్షాలు చాలా వరకు వెనకపట్టు పడుతుండడంతో, ఇక్కకు వెల్లవేసి, అలంకరణలు చేస్తారు. యమలోకం లోని పితరులు కూడా ఈ పండగకు తమ పూర్వ గృహాలకు తిరిగి వస్తారని మాళవ దేశస్తుల విశ్వాసం. ధన త్రయోదశి నాడు సాయంకాలం తమ ఇళ్ళ ముందు దక్షిణ దిశగా దీపాలు ఉంచుతారు. వచ్చే పితృ దేవతలకు దీపాలు దారి చూపిస్తా యని నమ్మకం. ఇంటి యజమాని, తల్లిదండ్రులు ఉంటే దక్షిణ దిక్కుగా పెట్టరు. ఈనాడు ఇంటిలో ఒక్క దీపమైనా పెడతారు. వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సహస్ర నామార్చ నలు, లక్ష్మీ సూక్త మూలమంత్ర సంపుటీకరణం శ్రీసూక్త పూజలు గావిస్తారు. ప్రత్యేక దీపాలంకరణ ఆరాధనలు నిర్వహిస్తారు. ఆయుర్వేద విజ్ఞానానికి ధన్వంతరి ఆరాధ్య దైవం. క్షీరసాగర మథనం సమ యంలో మహావిష్ణువు అంశావతారంగా అమృత కలశ హస్తుడై సమస్త జనావళికి రోగ నివారణ ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించడానికి ధన్వంతరి ఆవిర్భవించిన దినాన్ని హిందువులు ధన త్రయోదశి అని పండుగ జరుపుకుంటారు. గృహాలలో, నదీ సాగర తీరాలలో, వైద్య శాలలలో తూర్పు దిక్కుగా కలశ స్థాపన చేసి, ధన్వంతరిని ఆవాహన గావించి, ధన్వంతరిని ధ్యానించాకనే యథాశక్తి షోడశోపచార సహిత పురుశసూక్త విధానంతో అర్చన జరిపి, మత్స్య పురాణాంతర శ్లోక పఠనం చేసి, గరుడ పురాణాంతర్గత ధన్వంతరి సార్థకత కథ పారాయణం చేసి, వైద్యులకు, పెద్దలకు తాంబూలాలు సమర్పించి, ఘృతయుక్త పెసర పులగం నివేదన చేసి, భుజించడం ఆచారం. అలాగే లక్ష్మీదేవి ధనప్రదాతగా ఆవిష్కారమైన రోజుగా, దన త్రయోదశినాడు బంగారు,

వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీంతో ఏడాది పొడవునా తమకు ధనలక్ష్మీ కృపాకటాక్షాలు చేకూరుతాయని విశ్వసిస్తారు...

# రైతుల ప్రయోజనం ప్రధానం,

## వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలి,
## హార్వెస్టర్, ట్రాన్స్పోర్ట్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి,
## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు,
## మిల్లర్లు రైతుల వరి ధాన్యంలో తాలు పేరుతో తగ్గిస్తే కఠిన చర్యలు ఉంటాయి,
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి) :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు జరిగే విధంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి స్థాయిలో ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ సమీపంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వానాకాలం 2025%-%26 ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లపై సన్నాహక శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మిల్లర్లు, రైతు సంఘాల నాయకులు, హార్వెస్టర్ యజమానులు, ట్రాన్స్పోర్ట్ యజమానులు, మెట్మ కేంద్రాలు, ఐకెపి కేంద్రాల ఆపరేటర్లు, ప్రాథమిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, కోఆపరేటివ్ శాఖ, లీగల్ మెట్రాలజీ, ట్రాన్స్పోర్ట్ శాఖలు, మార్కెట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,%"%  రైతుల కష్టం వృథా కాకూడదు. వారికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా, వారు అమ్మిన ధాన్యానికి గరిష్ట మద్దతు ధర చెల్లింపులు 48 నుంచి 72 గంటల్లోపు వారి ఖాతాల్లో జమ కావాలి, అని స్పష్టం చేశారు. మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతుల నష్టానికి కారణమయ్యే విధమైన ఆలస్యాలు జరగకుండా చూడాలని సూచించారు. మిల్లర్లు రైతులకు అవరోధాలు సృష్టిస్తే లేదా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఉద్దేశం రైతు సంతోషం, రైతుకు న్యాయం జరగడం. ఎవరైనా దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే సహించము, అని కలెక్టర్ స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, తేమ కొలిచే పరికరాలు, గడ్డి తొలగించే యంత్రాలు, తాత్కాలిక షెడ్లు, వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా కప్పు సౌకర్యం వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆయన చెప్పారు. వర్షాల కారణంగా ధాన్యం పాడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం తరలింపును ఆన్లైన్ విధానంలో నమోదు చేసి, రైతుల ఖాతాల్లో చెల్లింపులు వెంటనే జరగేలా చూడాలి. పారదర్శకత, సమయపాలన ఈ సీజన్ యొక్క ప్రధాన లక్ష్యాలు కావాల ని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం సరిగ్గా కొలవడం, ధాన్యం నాణ్యత పర్యవేక్షణ, మిల్లులకు తరలింపుపై డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను ఉపయోగించాలని ఆయన సూచించారు.వరి కోతలు ప్రారంభమైన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు రైతుల అవసరాలకు అనుగుణంగా హార్వెస్టర్‌లను సమీకరించి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యం తరలించడానికి వాహనాల కోసం ఇబ్బంది పడకుండా ట్రాన్స్పోర్ట్ యజమానులు ముందస్తు ప్రణాళికతో వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ ధాన్యం కోసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే మిల్లుకు తరలించే విధంగా సమర్థవంతమైన వ్యవస్థ ఏర్పాటుచేయాలి. ఎక్కడైనా ధాన్యం నిల్వలు పెరగకూడదు, అని ఆయన పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన వెంటనే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాల పనితీరు, చెల్లింపుల స్థితి, ధాన్యం తరలింపు వివరాలు రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తారు. ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా రైతులు ఫిర్యాదు చేస్తే, వెంటనే విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాము, అని కలెక్టర్ హెచ్చరించారు. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి ధాన్యం గింజ రైతు కష్టానికి ప్రతీక. రైతు చెమట చిందించి పండించిన ఆ ధాన్యాన్ని గౌరవంగా కొనుగోలు చేసి, అతనికి గౌరవప్రదమైన ధర చెల్లించడం మన బాధ్యత, అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, జిల్లా సహకార అధికారి రఘు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంతరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలపై కక్ష సాధింపు తగదు

- అక్రమ కేసులతో జర్నలిస్టుల కలాలను బంధించలేరు
- సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ కేసులు ఎత్తి వేయాలి
- పత్రికలపై రాజకీయ దుష్ట నీతిని ప్రదర్శించరాదు
- నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు
- ధనుంజయ రెడ్డి పై అక్రమ కేసులను నిరసిస్తూ జర్నలిస్టుల నిరసన



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి) :పత్రికలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, పత్రికలు, జర్నలిస్టులు, ఎడిటర్ల పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దుష్ట నీతిని ప్రదర్శించరాదని జర్నలిస్టులు అన్నారు. శుక్రవారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించే చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. పత్రికారంగాన్ని రాజకీయ కోణంలో చూస్తూ అక్రమ కేసులను పెట్టి భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.

అక్రమ కేసులతో కలాలకు కళ్ళెం వేస్తామంటే సహించేది లేదన్నారు. ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సమస్యలను పత్రిక ద్వారా ప్రజల ముందుకు తీసుకురావడమే నేరమా అని వారు ప్రశ్నించారు. పత్రికలు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ సంక్షేమం అభివృద్ధి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాలు అధికారుల దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా పత్రికలు పనిచేస్తాయి అన్నారు. అక్రమ కేసులు పెట్టి పత్రికలను తమ గుప్పిట్లోకి తీసుకురావడం కోసం ఇలాంటి తప్పుడు కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం సహించబోదని అన్నారు. ఇలాంటి చర్యలను మానుకోకపోతే జర్నలిస్టు సమాజం తమ సత్తా ఏమిటో చూపిస్తుందని అప్పుడు ప్రజా ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై ఎడిటర్లపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేసి జర్నలిస్టు సమాజానికి పత్రికా రంగానికి ఏపీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ జర్నలిస్ట్ లు కండికొండ మోహన్, జెమినీ సురేష్, అహ్మదుల్లా ఖాన్, హకీమ్ కిషోర్, మాధవ రెడ్డి, పాదం వెంకటేష్, జర్నలిస్ట్ లు రాజేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,

ఏటీగడ్డ వెంకటేష్, సత్యం, సందరాజు బలస్వామి, ఎస్ ఎస్ బాబు, బలస్వామి, వినయ్ గౌడ్, శేఖర్, వెంకటేష్ , పరమేష్, మల్లేష్, ప్రదీప్, శ్రీశైలం, బాలు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం.

**రైల్వే పాసులు పునరుద్ధరించాలి.**
**ఉద్యమ నేపథ్యాన్ని చూసి టి డబ్ల్యూ జేఎఫ్ లో చేరిన సీనియర్ జర్నలిస్టు పి వెంకటస్వామి**
**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ.**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :జర్నలిస్టుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని, జర్నలిస్టులకు రైల్వే పాసులను ప్రభుత్వం పునరుద్ధరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ పరిపూర్ణం లు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మహాసభల నిర్వహణపై సన్నాహక సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రామ్ చందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజేయునుండి సీనియర్ జర్నలిస్టు మెట్రో ఈవినింగ్ స్టాఫ్ రిపోర్టర్ పి వెంకటస్వామి టీ డబ్ల్యూ జె ఎఫ్ సభ్యత్వం తీసుకొని సంఘంలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ. జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పోరాటాలు చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేటు వైద్యశాలలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అనారోగ్యంతో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అన్నారు.. జిల్లా మహాసభల నిర్వహణ కోసం మరొకసారి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించుకొని ఫైనల్ గా ఒక తేదీ అనుకొని ప్రశాంతమైన వాతావరణంలో జిల్లా మహాసభలు నిర్వహించుకునేందుకు ప్రణాళికలు. రూపొందించుకోవాలన్నారు. కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ నియోజకవర్గాలలో సభ్యత్వాలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రం, ప్రధాన కార్యదర్శి కాలూరి శీను, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమర్ల భాస్కర్, కమిటీ సభ్యులు బాలకృష్ణ, మద్దిలేటి, బాదం పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాలకు సమందించిన 27 కుటుంబలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు..

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ , స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# నేటి బందును విజయవంతం చేయండి

## అఖిల భారత యాదవ సంఘం

నారాయణపేట అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) : నేటి బందుకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ మాట్లాడుతూఅసలైన బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు రాష్ట్రంలోని బీసీ సంఘాల జైంట్యాక్షన్ కమిటీ, జాగృతి బీసీ సేన ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర బంద్ కు పార్టీలకతీతంగా సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఇందుకు గాను యాదవుల తరఫున అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా,నారాయణపేట జిల్లా వ్యాప్తంగా యాదవులందరూ పార్టీలకతీతంగా పూర్తిస్థాయిలో ఈ బందులో పాల్గొని జయప్రదం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర నాయకుడు వెంకట్ యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు బాలగోపాల్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మాజీ సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే



వెల్దండ అక్టోబర్ 17 (వు దయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇందులోని ఎన్నమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గానుగట్టు తండా మాజీ సర్పంచ్ పద్య నాయక్ ను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు పక్యా నాయక్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమామలీల సంజీవ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నారాయణ, అలీ, తదితరులు ఉన్నారు

# ఊరుకొండ పేటలోగుంతల మయమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.





ఊర్కొండ ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం దగ్గర ప్రమాదకరంగా మారింది. ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవాలని విద్యార్థులు ప్రతినిత్యం గాయాల పాలవుతున్నారని గుంతల మయంలా ఉన్న ప్రధాన ద్వారం ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోని తక్షణమే బాగు చేయించాలని ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోరుతున్నారు.

# నేటి రాష్ట్ర బందు కు సహకరించాలి

## నారాయణపేట అఖిలపక్షం నేతల డిమాండ్



నారాయణపేటలో మాట్లాడుతున్న అఖిలపక్షం నేతలు

నారాయణపేట టౌన్ అక్టోబర్ 17( వుదయం ప్రతినిధి) నేటి తెలంగాణ రాష్ట్ర బంద్ కు సహకరించి విజవంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, అఖిలపక్షం నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయమైన డిమాండే అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కలిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేంద్రప్రభుత్వం పార్లమెంట్ లో చట్టం అమలు అయ్యేలా చూడలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బంద్ కు బిసి బందువులు రాజాకీయలకు అతితంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని బంద్ కు వ్యాపార ప్రైవేట్ సంస్థలు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బండి శివరాం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, పట్టణ అధ్యక్షులు మీర్చి వెంకటయ్య, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రమేష్, ఎ.రామ్ రెడ్డి,యంకి హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మక్తల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలో ప్రమాణాలతో కూడిన విద్య,మెరుగైన వైద్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్లక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని సంగం బండ ( దివంగత చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్) రిజర్వాయర్ తో పాటు మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి చేప పిల్లను విడుదల చేశారు. సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 100 శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూబీద బడుగు బలహీనర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. నారాయణపేట– మక్తల్– కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని కృషి చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఈర్లపల్లి శంకర్, మత్స్య శాఖ సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పత్య నాయక్ ను పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ అక్టోబర్ 17 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని గానుగట్టు తాండకి చెందిన మాజీ సర్పంచ్ పత్య నాయక్,చేర్యూర్ గ్రామానికి చెందిన శ్రీను గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు యేన్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ కు విచ్చేసి ఇరువురిని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులకు మెరుగైన వైద్యం అందిచాలని సూచించారు.. తదనంతరం వారి కుటుంబాలకు ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,మాజీ ఎంపీటీసీ నిరంజన్,బచ్చలకూర శ్రీను,మైసయ్య, సత్యం,గొడుగు యాదయ్య,కొండల్ యాదవ్,వెంకటయ్య,ఆలీ,ఆనంద్,గాండ్ల జంగయ్య,చర్కా కొండల్,రామచంద్రయ్య,బర్కం గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి బంద్ ను జయప్రదం చేద్దాం -

**42% బిసి రిజర్వేషన్ బంద్ సంపూర్ణ మద్దతు తెలపాలని వినతి పత్రాలు అందజేసిన అఖిలపక్ష, బిసి సంఘాల నాయకులు**

(గద్వాల అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ప్రకటించడం జరిగింది. అట్టి రిజర్వేషన్ బిల్లును హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్డ్ చేర్చితే 42% బిసి లకు రిజర్వేషన్ అమలుకు బిసి జెఎసి రేపు 18/10/2025 రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుకు అర్ టి సి. డిపో అధికారికి,గద్వాల జిల్లా కేంద్ర వ్యాపార సంస్థల దుకాణదారుల అసోసియేషన్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య, హెూటల్ వ్యాపార,దుకాణ సముదాయ అసోసియేషన్ లకు సంపూర్ణ మద్దతుగా స్వచ్ఛంద బంద్ ను జయప్రదం చేయాలని అఖిలపక్ష,బిసి జెఎసి నాయకులు పట్టణంలోని వు బైక్ ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,బిసి జెఎసి నాయకులు మదుసూదన్ బాబు,అతికూర్ రెహమాన్,ఆలూరు ప్రకాశ్ గౌడ్,మాల శ్రీనివాసులు,ధరూర్ రవి,వాల్మీకి,గంజిపేట్ రాజు, కురువ పల్లయ్య,సీసాల వెంకట్ రెడ్డి,ఎల్కూర్ రంగన్న,వినోద్,టవర్ మక్బూల్,కిరణ్, ముని,కృష్ణయ్య యాదవ్,భద్రప్ప,వీరేష్,రామ్మోహన్,రంగస్వామి, నాగన్న,రహిమతుల తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు




(గద్వాల అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు డిఎస్పి మొగులయ్య ఆధ్వర్యం లో జరిగింది. నేడు.. ఆటో డ్రైవర్ తమ్ముళ్లకు నియమ నిబంధనలతో పాటు బాధ్యత రహితంగా నడపాలి అని అన్నారు. అనంతరం ప్రతి ఆటో డ్రైవర్ మరియు యజమాని ఆటోకు సంబంధించిన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలి అన్నా రు. అలాగే ప్రయాణికులను ఎక్కువ మోతాదుల్లో తీసుకువెళ్తే కఠినమైన చర్యలు కూడా ఉంటాయి అన్నారు. డ్రంకింగ్ డ్రై, మరియు ట్రాఫిక్ రూల్స్, ప్రతి ఒకరు పాటించాలి అని ఆయన ఈ సదస్సులో తెలియపరిచారు.

# బి అర్ యస్.పార్టి కి బిగ్ షాక్..

**ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రేస్ తీర్థం పుచ్చుకున్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు మాజి జడ్ పి టి సి పులికల్ హనుమంతు**



(అలంపూర్ అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) :జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంయద్రంలో శుక్రవారం ఎఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ సమక్షంలో బి అర్ ఎస్.పార్టి నుంచి అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు,మాజి జడ్ పి టి సి పులికల్ హనుమంతు ,వారి అనుచరులు బారీ ఎత్తున 2000 మంది తో అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి,కాంగ్రేస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ కాంగ్రేస్ పార్టీ కండువాలు వేసి పార్టీ లొనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసలు,అలంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మేన్ బింగిదోడ్డి దోడ్డేప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శేక్షవలి అచారి, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్స్, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు కార్యకర్తలు అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ డెస్క్ టాప్ లా పంపిణీ



మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కు కంప్యూటర్లు అందజేస్తున్న సిబ్బంది

మహబూబ్ నగర్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):అరబిందో ఫార్మా ఫౌండేషన్ (అరబిందో ఫార్మా లిమిటెడ్ యొక్క దాతృత్వ విభాగం, అనుబంధ సంస్థలు) మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు 20 లక్షల వ్యయంతో 50 కంప్యూటర్ డెస్కటాప్‌లను పంపిణీ నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ లోఅరబిందో ఫార్మా లిమిటెడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఏవిఎస్ మల్లిఖార్జున్, అరబిందో ఫార్మా లిమిటెడ్ డీజీఎం టి .జనార్ధన్ రెడ్డి లుజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అంద చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ మౌలిక సదుపాయాలతో బలోపేతం చేయడం మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుపేద గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా కంప్యూటర్ లను అంద చేయడం పట్ల కలెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ను అభినందించారు. ఈకార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,పరిశ్రమల శాఖ జి.ఏం. యాదయ్య,అరబిందో ఫార్మా పౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ పి.కె. ఎన్ .వి.గోవర్ధన్ రావు,సి. ఎం. ఓ సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పత్రికలపై రాజకీయం ప్రదర్శించవద్దు

**అంబేద్కర్ చౌరస్తాలో వివిధ పార్టీలు, సంఘాలు, జర్నలిస్టుల నిరసన**



నారాయణపేట అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) పత్రికలపై రాజకీయ పార్టీల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వారిపై జరుగుతున్న దాడులను ఖండించాలని నారాయణపేటలోని వివిధ పార్టీల నాయకులు, వివిధ పత్రికలు, టీవీ చాన్నాళ్ల జర్నలిస్టులు పాల్గొని శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్ లోని సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్కడి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించే చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. పత్రికారంగాన్ని రాజకీయ కోణంలో చూస్తూ అక్రమ కేసులను పెట్టి భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సమస్యలను పత్రిక ద్వారా ప్రజల ముందుకు తీసుకురావడమే నేరమా అని వారు ప్రశ్నించారు. పత్రికలు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ సంక్షేమం అభివృద్ధి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాలు అధికారుల దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా పత్రికలు పనిచేస్తాయి అన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై ఎడిటర్లపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేసి జర్నలిస్టు సమాజానికి పత్రికా రంగానికి ఏపీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



(గద్వాల అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పోలీస్ సర్కిల్ అధికారి, ఫైర్ అధికారి, మున్సిపాలిటీ అధికారుల దగ్గర ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు, మార్గదర్శకాలు కోసం ఫైర్, సర్కిల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారి పట్ల ఎక్స్‌ప్లేషన్ యాక్ట్ 1884 -,రూల్స్ 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బాణసంచా దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి.

పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత ఫైర్ మరియు సర్కిల్ పోలీస్ అధికారి కార్యాలయంలో సమర్పించాలి,టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్‌ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించి. విద్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ ఓ సి. అనుమతి తప్పనిసరి. ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. 200 లీటర్ల వాటర్ బ్యారల్. నాలుగు ఇసుక బకెట్లు, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణంలో ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలని తెలియజేశారు.

# రేషన్ షాపుల్లో నూకలు పంపిణీ! నాణ్యతలేని సన్న బియ్యంతో



(గద్వాల అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) :జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల అలంపూరు రెండు నియోజకవర్గాలలోనిరు పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూపాయికే కిలో బియ్యం పథకం లక్ష్యం పక్కదారి పడుతోంది. రేషన్ షాప్ల ద్వారా పంపిణీ అవుతున్న సన్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన మేలు రకం (ఫైన్ వెరైటీ) బియ్యం ప్రజలకు చేరాల్సిన చోట.. 20 నుంచి 30 శాతం వరకు నూకలే ఉన్న బియ్యం సరఫరా అవుతున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కొన్ని నెలలుగా నూకల బియ్యం సరఫరా అవుతున్నా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ షాప్ల ద్వారా సరఫరా అవుతున్న సన్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉంటుండటంతో, అన్నం వండితే ముద్దగా మారుతోందని లబ్ధిదారులు పెదవి విరుస్తున్నారు. మార్కెట్లో కొనుగోలు చేసే బియ్యంలో నూకలు కనిపించకున్నా, రేషన్ బియ్యంలో నూకల శాతం పెరగడంతో నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారు. రైతు నుంచి కొనిరాష్ట్ర ప్రభుత్వం ఏటా ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఐకేపీ, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి ధాన్యం కొంటుంది. ఆ ధాన్యాన్ని సీఎంఆర్ కింద మిల్లర్లకు ఇస్తుంది. మిల్లర్లు ధాన్యాన్ని మర ఆడించి ముడి బియ్యం అయితే 67 కిలోలు, బాయిల్డ్ రైస్ అయితే 68 కిలోల చొప్పున తిరిగి అందజేయాలి. ఇందుకు ప్రభుత్వం మిల్లర్లకు క్వింటాల్ బాయిల్డ్ రైస్కు రూ.50 చొప్పున, ముడి బియ్యానికి రూ.30 చొప్పున ఛార్జీలు కూడా చెల్లిస్తుంది. పారాబాయిల్డ్ బియ్యమైతే గరిష్టంగా నూకలు 16 శాతం డిస్కులర్ రంగుమారిన 5 శాతం, డ్యామేజ్ 4 శాతంలోపు ఉండాలి. ముడి బియ్యమైతే గరిష్టంగా నూకలు 25 శాతం, డిస్కలర్ 5, డ్యామేజ్ 5 శాతంలోపు ఉండాలి అక్కడ డిమాండ్!లకాగా వానాకాలం ధాన్యాన్ని ఏటా మార్చి 31 లోపు యాసంగి ధాన్యాన్ని సెప్టెంబర్ 31లోపు మరల ఆడించి బియ్యం తిరిగివ్వాలి. కానీ, కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని ఆయా మిల్లులకు కేటాయిస్తారు. ఇక్కడ పండించిన వరి ధాన్యానికి బహిరంగా మార్కెట్లో డిమాండ్ ఉండటంతో వరి ధాన్యం ఇతర రాష్ట్రాలకు తరలించి మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా ఒక్కో మిల్లుల యాజమాన్యం కోట్లలో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు వెలువడిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. మేలు రకమైన వరి ధాన్యం బదులు తక్కువ ధరలో సన్న బియ్యాన్ని కొనుగోలు చేసి మరల ఆడించి ప్రభుత్వానికి అందిస్తున్నారు. జిల్లాలొ కొన్నిరైస్ మిల్లులో లబ్దిదారులు, అక్రమార్కుల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఎఫ్సీఐ గోదాంలకు అందిస్తున్నారన్నా ఆరోపణలు జోగులాంబ గద్వాల జిల్లాలో వినిపిస్తున్నాయి. వీటికి కారణమెవరు? కొందరు మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై నిరుపేదలకు నాణ్యతలేని, నూకల బియ్యం అంటగడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి వాస్తవానికి మిల్లర్లు ఎఫ్సీ ఐ పౌర సరఫరాల శాఖ పంపిన ధాన్యాన్నే మిల్లింగ్ చేసి అలా వచ్చిన బియ్యాన్ని తిరిగి ఇవ్వాలి. కానీ, కొందరు మిల్లర్లు మంచి ధాన్యాన్ని తాము వాడేసుకుంటున్నారు. తాము బయట నేరుగా తక్కువ ధరకు కొన్న నాణ్యతలేని ధాన్యాన్ని మిల్లింగ్ చేసి పౌరసరఫరాల శాఖకు పంపుతున్నారు. అందుకే బియ్యంలో నాణ్యత తక్కువగా, నూకలు ఎక్కువగా ఉంటున్నట్టు తెలుస్తోంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

(హైదరాబాద్,అక్టోబర్ 17 వ్రుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ డిఈ మాధవరావు తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలోనీ పలు ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని దీనికి వినియోగదారులు పారిశ్రామికవేత్తలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు.

# కొడకంచిలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



జిన్నారం ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం టిఆర్ఆర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం బాల బాలికలకు ఈఎన్టి పీడియాట్రిక్ ఆప్తల్మాల్జీ సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు సిరప్ల పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రేమావతి ఉపాధ్యాయులు మొగిలి మాల వైద్య బృందం సరూప్ కుమార్ నితిన్ రావు సిద్ధిక్ విగ్నేష్ చందు లహరి యాదవ్ నర్సులు సునీత అరుణ స్వప్న క్యాంపు మేనేజర్ రాంబాబు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు చేతులమీదుగా పార్టీ కార్యాలయం ప్రారంభం



గుమ్మడిదల ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఎంపీ రఘునందన్ రావు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గుమ్మడిదల, జిన్నారం మండలాల బీజేపీ అధ్యక్షులు ఐలయ్య, కొత్త కాపు జగన్ రెడ్డితో కలిసి పార్టీ జెండాను ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీని నాయకులు కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్ కుమార్ ఉదయ్ కుమార్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం చేయాలి

**ఉప జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. వెంకట దాస్**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని నాగర్ కర్నూల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాస్ అన్నారు .శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఈ సంవత్సరము ఎన్.సి.సి. చేరిన విద్యార్థులకు పెద్ద ముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, బ్లడ్ గ్రూప్ కొరకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏం .వెంకట్ దాస్ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు ఒక గంట సేపు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని , దీనివలన మంచి శారీరకసామర్థ్యాన్ని సాధించుకోగలుగుతారు. ప్రతిరోజు ఆహారంలో గుడ్డును ఒక భాగంగాచేసుకోవాలని, ఆకుకూరలు,కాయగూరల ఁకాలానుగుణంగా దొరికే పండ్లు తప్పనిసరిగాతీసుకోవాలని ,వ్యక్తిగత శుభ్రత పాటించాలని,ముఖ్యంగా చేతులను సబ్బుతో తప్పనిసరిగాశుభ్రపరుచుకోవాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, ఎంఎల్ హెచ్పి సాయి శ్రీ, ల్యాబ్టెక్నీషియన్ కళ్యాణ్ కృష్ణారావు,ఆంజనేయులు , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడ్డపోతారంలో ఎన్ఎస్ఎస్ శిబిరం



గడ్డపోతారం ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆరోగ్యం పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమని గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అన్నారు. నగరంలోని పద్మారావు నగర్ సర్దార్ పటేల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మున్సిపల్ కేంద్రంలో వారం రోజులపాటు నిర్వహించే ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్కులో పచ్చదనం పరిశుభ్రత అంశాలపై క్యాంపు ద్వారా విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.

సామాజిక స్పృహతో పాటు సేవాభావం పెంపొందుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత శ్రమదానం కార్యక్రమాలను చేపట్టిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం ప్రతినిధి బాబు రాజేశ్వర్ మున్సిపల్ అధికారులు నరసింహారాజు మధుసూదన్ రెడ్డి సిబ్బంది, కళాశాల విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# పనిచేయని ఏటీఎం సేవలు... ఆందోళనలో ఖాతాదారులు



జిన్నారం ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ కేంద్రంలో ఎస్బిఐ ఎటిఎం సేవలు పనిచేయడం లేదని ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బ్యాంకు ఖాతాదారులు అవసరాల కోసం ఏటీఎం నుంచి డబ్బులు తీసుకునేందుకు వస్తుంటారు. ఏటీఎంకు వెళ్లి చూస్తే సేవలు నిలిచిపోవడంతో అసహనానికి గురవుతున్నారు. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. కాకా జిన్నారం మున్సిపాలిటీలో ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కొంతకాలంగా మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బిసి బందుకు సంపూర్ణ మద్దత్తు

**బిసి రిజర్వేషన్స్ అడ్డుకున్నది అగ్రకుల వివక్షే**
**చీఫ్ జస్టిస్ గవాయ్ మీద దాడి కుల వివక్షే**
**ఐపీస్ అధికారి ఆత్మహత్యకు కులమే కారణం**
**ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు**

నాగర్ కర్నూల్, అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి) :దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి సంఘటన వెనుక కులం దాగి ఉందని, కులాన్ని నిర్మూలించడం ద్వారానే దేశంలో వివక్షలు పోతాయని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

రాజ్యాంగం లో 50 శాతం రిజర్వేషన్ పరిమితి అంశం ఎక్కడా లేకున్నా, ఒక కేసులో జడ్జిలు ఇచ్చిన తీర్పును పదే, పదే చెబుతూ, ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో సుప్రీం కోర్ట్ జడ్జ్ మీద బూటు విసరడం మను ధర్మ శాస్త్రం లో భాగమే అని, అలాగే హర్యానా క్యాడర్ ఐపీస్ అధికారి పూర్ణ కుమార్ ఆత్మహత్య వెనుక కుల అణిచివేత స్పష్టంగా వెల్లడి అయ్యింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9 ప్రకారం బిసి లకు స్థానిక సంస్థల్లో
రిజర్వేషన్‌జి
లను 42% ఇవ్వడం మీద రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్టే విధించడం కారణం కొందరు మనుధర్మ వాదులే నని ఆయన విమర్శించారు. బిసి లకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, బిసి ఉద్యామానికి అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బండి విజయ్ కుమార్, నాయకులు శేఖర్, రవికాంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత పై హర్షం

ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ ముజాహీద్



(గద్వాల అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) :ధరూర్: స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సడలించడంపై ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ ముజాహీద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ మార్పుకు శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు అభినందనలు తెలియజేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో చాలామంది ఈ నిబంధన కారణంగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కోల్పోయారని, ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో సముచితమైన న్యాయమని ఆయన పేర్కొన్నారు. ?ఈ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, తదితర పాలకవర్గాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనా, ఈ చట్ట సవరణ స్థానిక సంస్థల రాజకీయాలపై ప్రభావం చూపుతుందనీ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) నేడు తలపెట్టి పోయే బీసీ జేఏసీ బందుకు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి అన్నారు శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో లక్ష్మణాచారి భవన్లో సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి, హాజరయ్యారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలంటూ శనివారం నాడు జరిగే రాష్ట్ర బందు పిలుపుమేరకు గ్రామీణ ప్రాంతాలు ఉండే బీసీ సంఘాల సైతం బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు. గ్రామాల్లో ఉండే వ్యాపారస్తులు అఖిలపక్షం సంఘాల నాయకులు తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు బీసీలకు మోసగిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న బిసి ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారంలో ఉండి ఢిల్లీ సైతం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ బీసీ రిజర్వేషన్లు కేంద్ర మంత్రుల సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా సంఘాల మద్దతు ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ అనుబంధ సంఘం తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి, జిల్లా అధ్యక్షులు కపిలవాయి గోపి చారి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, మారేడు శివశంకర్ , సిపిఐ నాగర్కర్నూల్ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, బీసీ హక్కుల సాధన జిల్లా నాయకులు పూసల సుధాకర్, సిపిఐ నాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, వాడాల బాల పీరు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయండి

## జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



మహబూబ్ నగర్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు .గ్రామంలో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భీమమ్మతో మాట్లాడారు .ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు.ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు తెలుసుకున్నారు .ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్ధిదారు ఇంటిని పరిశీలించారు. ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం మంచి గా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. హాకోట ను పరిశీలించి నిర్మాణం గురించి తెలుసుకున్నారు.కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఏం.పి.డి. ఓ ధనుంజయ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

## అదనపు కలెక్టర్ పి. అమరేందర్

**విజయవంతంగా ముగిసిన క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమం**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ రాష్ట్ర శాఖ మరియు కళాశాల ఎకో క్లబ్ సమన్వయంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వి. అమరేందర్ ప్రారంభించగా, కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ స్వాగతం పలికారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా 50 పర్యావరణ స్నేహపూర్వక స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో స్వదేశీ గ్రీన్ దీపావళి ఉత్పత్తులు, జూట్ బ్యాగులు, మట్టి పాత్రలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, బయోడిగ్రేడబుల్ వస్తువులు మరియు సహజ వంటకాలు ప్రదర్శనకు ఉంచబడ్డాయి.కేజీబీవీలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ఉత్పత్తిదారులు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. "సేంద్రీయ, ఆరోగ్యకరమైన, సుస్థిర జీవనశైలికి కలసి రండి'' అనే సందేశంతో విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేసే ఉత్పత్తులను వాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో పర్యావరణ అవగాహన పెంపొందించడంలో కీలకమని అన్నారు."పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం.పర్యావరణానికి హాని చేసే ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించి,సుస్థిర జీవనశైలిని అలవరచుకోవడం సమాజ అభివృద్ధికి అవసరం," అని పేర్కొన్నారు.డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, బాధ్యతాభావాన్ని పెంచుతాయని, కేజీబీవీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ఆయన విద్యార్థుల స్టాల్స్ సందర్శించి వారి ప్రతిభను అభినందించారు.నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పచ్చదనం పెంచడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో ఎంతో దోహదపడతాయి,'' అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా జీసీడీఓ అధికారి శోభారాణి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, కళాశాల ప్రోగ్రామ్ ఆర్గనైజర్ ఉమాదేవి, రామకృష్ణ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఆర్ పై 108 అవగాహన కార్యక్రమం





నారాయణపేట టౌన్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) : సిపిఆర్ పై 108 అవగాహన కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి 17 వరకు సీవీఆర్ అవగాహన వారంగా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం %-% ప్రతి వ్యక్తికి గుండె ఆగిపోయిన సమయంలో తక్షణ స్పందన ఎలా ఇవ్వాలో తెలియజేయడం, ప్రాణరక్షణ శృంఖలాన్ని ప్రారంభించేందుకు అవసరమైన దశలను నేర్పడం లాంటి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించారు సీపీఆర్ అనేది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ అని ప్రజలకు వివరించారు. గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆడకపోవడం వంటి సందర్భాల్లో సమయానికి సీపీఆర్ అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు అని 108 సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా 108 సూపర్వైజర్ రాఘవేంద్ర, అంబులెన్స్ సిబ్బంది, టెక్నీషియన్స్ అబ్దుల్ అసాద్, భీమ్ రెడ్డి,వెంకటేష్,శ్రీనివాస్, భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి గుముడాల వెంకోబా, కించి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు

**– బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుల నాగేందర్ గౌడ్**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర బీసీల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుల నాగేందర్ గౌడ్ శుక్రవారం నాడు ఒక ప్రకటన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని న్యాయస్థానాలలో గట్టిగా వాదనలు వినిపించకుండా తూతూ మంత్రంగా కొనసాగిస్తూ బీసీలను ద్రోహం చేస్తున్నదని ఆరోపించారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని బీసీల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఈనెల 18న చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిజెపి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించే బందులో జిల్లాలోని బూత్ కమిటీ నుండి జిల్లా కమిటీ బాధ్యులంతా కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి జిల్లా విద్యాశాఖ అధికారి

**రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం తోపాటు విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ లతో కలిసి జిల్లా కేంద్రంలోని బెస్ట్ అవైలబుల్ పథకంలో కొనసాగుతున్న బ్రిలియంట్ హైస్కూల్ ను డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి పై కొనసాగిస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా చదువుకుంటున్న విద్యార్థుల వివరాలను డీఈఓ రమేష్ కుమార్ పరిశీలించారు.పథకం కింద లబ్ధి పొందుతు చదువుతున్న విద్యార్థులతో డిఈఓ మాట్లాడి వివరాలను, యాజమాన్యాలు ఏమైనా ఒత్తిడి గురి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకుఇ ఒత్తిడి గురి చేస్తే పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని డిఇఓ హెచ్చరించారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎస్సీ ఎస్టీ గిరిజన విద్యార్థులు పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించిన వారి పై ఒత్తిడి చేసిన పాఠశాల పై కఠిన చర్యలు ఉంటాయని ఆయన సూచించారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు మెరుగైన నాణ్యమైన విద్యను అందించేందుకు యాజమాన్యాలు కృషి చేయాలని లేదా విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడితే పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని డిఇఓ రమేష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి ఇరువురు ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించేందుకు సుముఖంగానే ఉందని త్వరలోనే బకాయిలు వచ్చేలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం డిఈఓ దర్గా ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు శాతాన్ని డిఈవో పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీ చేశారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

**పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి**
**ఏఐసీసీ.కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమర్**



(అలంపూర్ అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని పాండిచేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి,ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమర్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మ వారిని స్వామి వారిని దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య, ఎమ్మెల్సీ ఆన్సర్ అలీ ఖాన్, జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్ తిరుమలేష్,

గద్వాల నియోజక టెలికాం నెంబర్ ఇస్మాయిల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అబ్జర్వర్ ఇంచార్జి సంధ్య రెడ్డి, అడ్డాకుల రాము, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమల్, రాజీవ్ రెడ్డి, మద్దిలేటి, దేవాలయ ధర్మకర్త శేఖర్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి దీప్తి, మండల రెవెన్యూ అధికారీ మంజుల, ఆయా మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్



## 'ఓఆర్ఎస్' పదాన్ని తొలగించాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశాలు

భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆహార భద్రత కమిషనర్లు, కేంద్ర లైసెన్సింగ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు (ఎఫ్‌బీఓలు) తమ ఆహార ఉత్పత్తులపై 'ఓఆర్ఎస్' అనే పదాన్ని తొలగించాలని స్పష్టం చేసింది. ఈ పదాన్ని ఏ రకంగానూ ఉపయోగించవద్దని, ఉత్పత్తి పేరులో ట్రేడ్‌మార్క్‌గానూ వాడకూడదని ఆదేశాల్లో పేర్కొంది. అలా ఓఆర్ఎస్ పదాన్ని వాడటం ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని వెల్లడించింది. సంబంధిత అధికారులందరూ ఈ చట్టం సూచించిన లేబులింగ్, ప్రకటనల అవసరాలకు, దాని కింద రూపొందించిన నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూసుకోవాలని కోరింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎఫ్ఎస్ఎస్ఏఐ.. ఆహార ఉత్పత్తులైన పండ్ల రసాలు, నాన్-కార్బొనేటెడ్, రెడీ-టూ-డ్రింక్ బేవరేజెస్‌లకు అనుబంధనంగా గానీ, జతగాగానీ లేబుళ్లపై ఉపయోగించేందుకు అనుమతిచ్చింది. అయితే, డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్ ఫార్ములా కాదు అనే హెచ్చరిక ఉండాలని సూచించింది. అయితే, ఎఫ్ఎస్ఎస్ఏఐ మరింత సమగ్రంగా సమీక్షించిన తర్వాత, పండ్ల రసాలు, నాన్-కార్బొ నేటెడ్,రెడీ-టూ-డ్రింక్ బేవరేజెస్ వంటి ఆహార ఉత్పత్తుల కోసం ట్రేడ్‌మార్క్ చేసిన పేరు లో లేదా మరేదైనా 'ఓఆర్ఎస్' అనే పదాన్ని ఏ విధంగానైనా ఉపయోగిస్తే ఆహార భద్రత, ప్రమాణాల చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించడమేనని తాజాగా తెలిపింది. ఇలాంటి పద్ధతులు తప్పుడు, మోసపూరిత, అస్పష్ట మైనవని, నకిలీ పేర్లు లేదా లేబుల్ ప్రకటనలను ఉపయోగించి వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించామని ఎఫ్ఎస్ఎస్ఏఐ వివరించింది. అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు తక్షణమే నిబంధనలను పాటించేలా చూసుకోవాలని, ఉల్లంఘనలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.




## బ్యాటరీ స్టోరేజ్ మార్కెట్లోకి ఓలా

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్, దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్లోకి అడుగు పెట్టింది. ఈ మేరకు గురువారం అధికారిక ప్రకటనలో 'ఓలా శక్తి ' బ్రాండ్ పేరుతో బ్యాటరీలను విడుదల చేసింది. ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం ప్రపంచ స్థాయి బ్యాటరీ, సెల్ టెక్నాలజీని రూపొందించాం. ఓలా శక్తి ద్వారా ఇళ్లలో క్లీన్ ఎనర్జీని నిల్వ చేసుకునేందుకు, ఉపయోగించేందుకు వీలవుతుంది. ఇది కంపెనీకి సహజమైన ముందడుగు లాంటిది. ఓలాకు ఉన్న 4,680 సెల్ టెక్నాలజీ, గిగా ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యం, దేశవ్యాప్తంగా ఓలా నెట్‌వర్క్ ద్వారా అదనపు పెట్టుబడి లేకుండా బ్యాటరీ స్టోరేజ్ మార్కెట్లో రాణించగలం. ప్రస్తుతం రూ. లక్ష కోట్ల మార్కెట్‌గా ఉన్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్), 2030 నాటికి రూ. 3 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. ఓలా ఎలక్ట్రిక్ వార్షిక బ్యాటరీ స్టోరేజ్ వినియోగం రాబోయే కొన్నేళ్లలో 5 గిగావాట్ అవర్‌కు పెరుగుతుందని భావిస్తున్నట్టు కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. భారత్ ఎనర్జీ కొరతను ఎదుర్కోవడం జరగదు, ఎనర్జీ స్టోరేజ్ అవకాశాలను అందిపుచ్చుకుంటుందని ఓలా ఎలక్ట్రిక్ ఛైర్మన్ భవిష్ అగర్వాల్ అన్నారు. 'ఓలా శక్తి' పూర్తిగా స్వదేశీ రూపకల్పన. స్థానికంగా ఇంజనీరింగ్, తయారీ ద్వారా తెచ్చిన మొట్టమొదటి బీఈఎస్ఎస్ అని ఆయన పేర్కొన్నారు. ఓలా శక్తి 1.5 కిలోవాట్ అవర్, 3 కిలోవాట్ అవర్, 5.2 కిలోవాట్ అవర్, 9.1 కిలోవాట్ అవర్ సామర్థ్యాలతో లభిస్తుంది. మొదటి 10,000 యూనిట్లకు ప్రారంభ ధరలు వర్తిస్తాయని కంపెనీ తెలిపింది. గురువారం నుంచే రూ. 999 చెల్లించి బుకింగ్ చేసుకునే సదుపాయం ప్రారంభించింది. వచ్చే ఏడాది సంక్రాంతి నుంచి డెలివరీలు ఇవ్వనున్నట్టు కంపెనీ పేర్కొంది.




## తమిళనాడుకు తరలిన ఫాక్స్‌కాన్!

ఒకప్పుడు భారత్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఏ విదేశీ సంస్థ ముందుకొచ్చినా తొలుత తెలంగాణను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే.. ఇతర రాష్ట్రాలతో చర్చలు జరపడం ఆనవాయితీ అంటే అతిశయోక్తి కాదు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పరిస్థితి మారింది. నాడు పోటీపడి జాతీయ, అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించిన రాష్ట్రం.. నేడు కనీసం ఉన్న కంపెనీల విస్తరణను కూడా నిలుపుకోలేని స్థితికి వెళ్లిపోతున్నది. ఇందుకు ఫాక్స్‌కాన్ సంస్థే తాజా ఉదాహరణ. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తరలివచ్చిన ఈ తైవాన్ కంపెనీ.. ఇప్పుడు విస్తరణ కోసం తమిళనాడును ఎంచుకున్నది. రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. అయితే తెలంగాణలోనే అదనపు పెట్టుబడులు పెట్టేలా కంపెనీని ఒప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం కావడం వల్లే ఇలా జరిగిందని పరిశ్రమ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడుల గమ్యస్థానంగా మారగా.. ఇప్పుడు ప్రముఖ కంపెనీలు ఇతర రాష్ట్రాలవైపు మళ్లుతున్నాయని చర్చ జరుగుతున్నది. ఇప్పటికే కేన్స్ టెక్నాలజీస్ వంటి పలు దిగ్గజ కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన సంగతి తెలిసిందే. తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్ (హాన్ హై టెక్నాలజీ (గ్రూపు) ప్రఖ్యాత యాపిల్ ఐఫోన్ల తయారీని చేపడుతున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మార్చి 2023లో తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు స్వయంగా వచ్చి, అప్పటి సీఎం కేసీఆర్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం నాటి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో సుమారు రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కంపెనీ ముందుకొచ్చిం ది. ఒప్పందం ప్రకారం అప్పుడే ప్రభుత్వం ఫాక్స్‌కాన్‌కు రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో 186.7 ఎకరాలు కేటాయించింది.




## హైదరాబాద్‌లో రూ.1.35 లక్షలు దాటిన పసిడి ధర

దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.35 లక్షలు దాటి పరుగులు పెడుతోంది. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,35,250కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. కిలో వెండి ధర రూ.1,81,000 కి చేరింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ - చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడు లకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. మరోవైపు, ధనత్రయోదశి నాడు ప్రజలు బంగారం, వెండి, విలువైన ఇతర పాత్రలను కొనుగోలు చేస్తారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆ సెంటిమెంట్ కూడా బంగారం ధర పెరుగుదలకు కారణమవుతోంది. దాంతోపాటు పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చేఏడాది నాటికి బంగారంధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా.



# ఆట

## ఆస్ట్రేలియాతో తలపడనున్న భారత్‌కి కోహ్లీ సూచనలు



టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియాతో కీలకమైన వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు ఆయన చేసిన ఈ ట్వీట్, జట్టు సన్నద్ధత, ఆయన మానసిక దృక్పథంపై బలమైన సంకేతాలు పంపుతోంది. ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడేందుకు భారత జట్టు పెర్త్‌కు చేరుకుంది. ఈ నేపథ్యంలో, ఈ ఉదయం విరాట్ కోహ్లీ తన 'ఎక్స్' ఖాతాలో ఒక స్ఫూర్తిదాయక సందేశాన్ని పంచు కున్నాడు. "మీరు వదులుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు మాత్రమే నిజంగా విఫలమవుతారు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నాడు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది కేవలం ఒక సాధారణ కొటేషన్ కాదని, కఠినమైన ఆస్ట్రేలియా పర్యటనకు తాను మానసికంగా ఎంత బలంగా ఉన్నాడో చెప్పేందుకు కోహ్లీ ఈ మార్గాన్ని ఎంచుకున్నాడని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.

## బంగ్లాపై భారీ విజయం.. సెమీస్‌కు దూసుకెళ్లిన ఆస్ట్రేలియా

మహిళల వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాకు ఎదురులేకుండా పోయింది. టోర్నీలో వరుసగా నాలుగో విజయం నమోదు చేయడమే కాకుండా సెమీస్‌కు దూసుకెళ్లింది. సెమీస్‌కు చేరుకున్న తొలి జట్టు ఆసిసే. విశాఖపట్నంలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో భారీ విజయం అందుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాను ఆసిస్ బౌలర్లు స్వల్ప స్కోరుకే కట్టడి చేశారు. బంగ్లా అతికష్టం మీద నిర్ణీత 50 ఓవర్లలో 198/9 స్కోరు చేసింది. శోభన(66 నాటౌట్) హాఫ్ సెంచరీతో పోరాడగా.. రుబియా హైదర్(44) పర్వాలేదనిపించింది. మిగతా బ్యాటర్లు కనీస పోరాటం చేయలేక చేతులెత్తేశారు. ఇక, 199 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అలవోకగా ఛేదించింది. ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించడం గమనార్హం. ఓపెనర్లే జట్టుకు విజయాన్ని కట్టబెట్టారు. అలీసా హీలీ మరోసారి సెంచరీ బాదింది. 77 బంతుల్లో 113 పరుగులతో అజేయంగా నిలిచింది. మరో ఓపెనర్ లిచ్‌ఫీల్డ్(84 నాటౌట్) కూడా సత్తాచాటింది. దీంతో 24.5 ఓవర్లలో 202 రన్స్ చేసి విజయతీరాలకే చేరింది. మహిళల వన్డే వరల్డ్ కప్ చరిత్రలో 10 వికెట్ల తేడాతో గెలవడం ఆసిస్‌కు ఇది 8వ సారి. ఇతర ఏ జట్టు కూడా మూడుసార్ల కంటే ఎక్కువసార్లు 10 వికెట్ల తేడాతో గెలవలేదు.



## వరల్డ్ నం.2కు షాకిచ్చిన లక్ష్యసేన్




డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ ప్లేయర్ లక్ష్యసేన్ అదరగొట్టాడు. రెండో రౌండ్‌లో వరల్డ్ నం.2కు షాకిచ్చాడు. ఆ విజయంతో క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా దూసుకెళ్లాడు. జరిగిన మ్యాచ్‌లో సేన్ 21-13, 21-14 తేడాతో తన కంటే మెరుగైన ర్యాంక్ కలిగిన డెన్మార్క్ ప్లేయర్ ఆంటోన్సెన్‌ను చిత్తు చేశాడు. గతేడాది ఆంటోన్సెన్ చేతిలో సేన్ రెండు సార్లు ఓడిపోయాడు. కానీ, ఈ సారి వరల్డ్ నం.2 ప్లేయర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. 53 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో సేన్‌కు ఆంటోన్సెన్ పోటీ ఇవ్వలేకపోయాడు. రెండో గేములో ఒక దశలో 13-12తో ఒక్క పాయింట్ లీడ్ సాధించినప్పటికీ ఆ వెంటనే సేన్ బలంగా పుంజుకున్నాడు. వరుసగా 7 పాయింట్లు నెగ్గి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. మరోవైపు, పురుషుల డబుల్స్ ప్లేయర్లు సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది.రెండో రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన లీ జే హుయ్-యాంగ్ పో హ్సువాన్ జోడీపై 21-19, 21-17 తేడాతో భారత జంట గెలుపొందింది. ప్రత్యర్థుల నుంచి గట్టిపోటీ ఎదరవడంతో సాత్విక్ జోడీ చెమటోడ్చాల్సి వచ్చింది. అయినప్పటికీ ఎలాంటి తప్పిదాలు చేయకుండా వరుస గేముల్లోనే మ్యాచ్‌ను ముగించింది.

## వరల్డ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాదీ అదిరే ప్రదర్శన..

గువహతి వేదికగా జరుగుతున్న వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ కుర్రాడు జ్ఞానదత్తు అదరగొడుతున్నాడు. బాయ్స్ సింగిల్స్ విభాగంలో వరుస విజయాలతో జోరు మీద ఉన్నాడు.ఈ క్రమంలోనే క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. జరిగిన ప్రీక్వార్టర్స్‌లో తన కంటే మెరుగైన ర్యాంక్ కలిగిన ప్లేయర్‌ను చిత్తు చేశాడు. అమెరికా షట్లర్ గార్రెట్ టాన్‌పై 15-21, 15-13 తేడాతో గెలుపొందాడు. ప్రత్యర్థి నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనప్పటికీ జ్ఞానదత్తు ఎక్కడా పట్టుదల కోల్పోలేదు. దీంతో 30 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో రెండు గేముల్లోనూ ప్రత్యర్థిని మట్టికరిపించాడు. టోర్నీలో బాయ్స్ సింగిల్స్‌లో భారత్ తరపున మిగిలిన ఏకైక షట్లర్ జ్ఞానదత్తే. జ్ఞానదత్తుతోపాటు ఇతర భారత యువ షట్లర్లు కూడా సత్తాచాటుతున్నారు. గర్ల్స్ సింగిల్స్‌లో తన్వి శర్మ, ఉన్నతి హుడా కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌లో తన్వి 15-8, 15-5 చైనాకు చెందిన సున్ లి యువాన్‌పై ఏకపక్ష విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఉన్నతి 15-10, 15-7 తేడాతో మలేసియా క్రీడాకారిణి కరీన్ టీని ఓడించింది. పురుషుల డబుల్స్‌లో భార్గవ్ రామ్-విశ్వ తేజ్ జోడీ 15-13, 9-15, 13-15 తేడాతో చైనీస్ తైపీ జంట యిహ్సుయాన్ చెన్-చున్ యెన్ చుపై పోరాడి గెలిచి ముందంజ వేసింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య-విశాఖ టొప్పొ ఏకంగా 3వ సీడ్‌కే షాకిచ్చింది. 40 నిమిషాలపాటు సాగిన ప్రీక్వార్టర్స్‌లో భారత ద్వయం 15-21 11-15, 12-15 తేడాతో ఫ్రాన్స్‌కు చెందిన థిబాల్ట్ గార్డన్-అగాథే క్యూవాస్ జంటపై విజయం సాధించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది.



## 'ప్లేయర్ ఆఫ్ ద మంత్'గా అభిషేక్ శర్మ

టీమిండియా యువ సంచలనం, డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. సెప్టెంబర్ నెలకు గానూ 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డును కైవసం చేసుకున్నాడు. ఇటీవల ముగిసిన ఆసియా కప్ 2025 టోర్నమెంట్లో అతడు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనకు ఈ పురస్కారం దక్కింది. ఈ రేసులో అభిషేక్ తో పాటు అతని సహచరుడు కుల్దీప్ యాదవ్, జింబాబ్వే ఆటగాడు బ్రియాన్ బెన్నెట్ పోటీపడ్డారు.ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. కేవలం 7 మ్యాచ్‌లలోనే ఏకంగా 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ తో సహా పలు కీలక సమయాల్లో అద్భుతంగా రాణించి భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.ఈ అవార్డు గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. "ఈ ఐసీసీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. జట్టు విజయాల్లో పాలుపంచుకున్నందుకు ఈ గుర్తింపు రావడం గర్వంగా ఉంది. కఠిన పరిస్థితుల నుంచి కూడా విజయాలు సాధించగల సత్తా ఉన్న జట్టులో నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నా" అని ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు. తనకు స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించిన టీమ్ మేనేజ్‌మెంట్‌కు, తనకు మద్దతుగా నిలిచిన సహచరులకు అతడు ధన్యవాదాలు తెలిపాడు.ప్రస్తుతం అభిషేక్ శర్మ ఐసీసీ పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా 931 రేటింగ్ పాయింట్లతో కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్ సాధించి, డేవిడ్ మలన్ (919) రికార్డును కూడా బద్దలు కొట్టాడు. కాగా, ఈ నెల 29 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌లో అభిషేక్ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్‌లో కూడా ఇదే ఫామ్ కొనసాగించి జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు.



# చక్కని ఆరోగ్యం

## 40 ఏళ్లు తర్వాత శరీరానికి కావలసిన పోషకాలు

40 ఏళ్ల వయసు దాటిన తర్వాత శరీరంలోని మెటబాలిజం నెమ్మదిస్తుంది, అందువల్ల క్యాలరీలు తక్కువగా ఖర్చవుతాయి. ఫలితంగా బరువు పెరగడం సాధారణం. ఈ దశలో హై బీపీ, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయితే సరైన ఆహారపు అలవాట్లు పాటిస్తే, ఈ వ్యాధులను నియంత్రించి ఆరోగ్యంగా జీవించవచ్చు. 1. చేపలు, కోడిగుడ్లు: చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్స్ గుండెకు మేలు చేస్తాయి. ఇవి రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధి స్తాయి. కోడిగుడ్లు ప్రోటీన్ మరియు క్యాల్షియం సమృద్ధి గా అందిస్తాయి. ఇవి ఎముకలు, కండరాలు దృఢంగా ఉంచి, వయసు పెరిగినా శరీరాన్ని చురుకుగా ఉంచుతాయి. 2. అవకాడో, బెర్రీలు:అవకాడోలో ఉండే హెల్తీ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త పోటును నియంత్రించడంలో సహాయపడతాయి.స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, క్రాన్‌బెర్రీ వంటి బెర్రీల్లో ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును నియంత్రించి, క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి.రోజూ బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి గింజలను తీసుకోవడం కూడా శరీరానికి అవసరం. ఇవి ప్రోటీన్, మంచి కొవ్వులు అందించి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. 3. బీట్‌రూట్: బీట్‌రూట్‌లో ఉన్న పోటాషియం మరియు ఇతర పోష కాలు రక్తపోటును నియంత్రించి, రక్త ప్రవాహాన్ని మెరుగు పరుస్తాయి. ఇది శరీరానికి శక్తిని అందించి యాక్టివ్‌గా ఉంచుతుంది. అలాగే గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సారాంశం: 40 ఏళ్లు దాటిన తర్వాత చేపలు, కోడిగుడ్లు, అవకాడో, బెర్రీలు, బీట్‌రూట్ మరియు ఆరోగ్యకరమైన గింజలు వంటి ఆహారాలను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవాలి.ఇవి శరీరాన్ని దృఢంగా ఉంచి, వృద్ధాప్యంలో వచ్చే మధుమేహం, గుండె వ్యాధులు, బీపీ వంటి సమస్యల నుండి రక్షణ కల్పిస్తాయి.



## పొట్ట ఉబ్బరాన్ని తగ్గించే ఫుడ్స్

గ్యాస్, మలబద్ధకం. ఈ రెండు సమస్యలు చాలా మందిని ఇబ్బంది పెడుతున్నాయి. నిద్ర లేచిన దగ్గరనుంచి మళ్లీ పడుకునేంత వరకూ పొట్టలో అసౌకర్యంగా అనిపిస్తూనే ఉంటుంది. ఏం తిన్నా సరే సరిగ్గా జీర్ణం కాదు. విపరీతంగా పొట్ట ఉబ్బిపోయినట్టుగా అవుతుంది. ఈ సమస్య నుంచి బయటపడడానికి చాలా మంది మందులు వాడుతుంటారు. ఇవి వాడక తప్పదు. అలా అని పూర్తిగా వాటిపైనే ఆధారపడితే ఎప్పుడో అప్పుడు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అందుకే సహజంగానే ఈ ఇబ్బంది నుంచి తప్పించుకోవాలి. ఇందుకోసం ముందుగా చేయాల్సిన పని ఏంటంటే..ఆహారంలో మార్పులు చేసుకోవడం. ఇందులో భాగంగానే కొన్ని పొట్ట ఉబ్బరం తగ్గడానికి కొన్ని రకాల ఫుడ్స్ తీసుకోవాలని చెబుతున్నారు డాక్టర్ సౌరభ్ సేథి. ఈ ఫుడ్స్ తీసుకోవడం వల్ల చాలా త్వరగా ఈ సమస్య నుంచి రిలీఫ్ వస్తుందని వివరించారు. కివీ: పొట్ట ఉబ్బరాన్ని తగ్గించడంలో చాలా బాగా పని చేసే ఫుడ్స్ లో ముందుగా చెప్పుకోవాల్సింది కివీ గురించి. కివి పండ్లను ఒకప్పుడు చాలా తక్కువగా తినే వారు. కానీ రానురాను చాలా మందికి ఆరోగ్యంపైన అవగాహన పెరుగుతోంది. కివీ పండ్లలో ఉండే పోషకాల విలువల గురించి తెలిశాక ఎక్కువ మంది ఇప్పుడు వీటిని తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కివీ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా తోడ్పుతుంది. అంతే కాదు. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ సహకరిస్తుంది. కివిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది.



ఇక పొట్ట ఉబ్బరాన్ని తగ్గించడంలోనూ ఇది సహకరిస్తుంది. అందుకు ఓ ముఖ్యమైన కారణం ఉంది. అదేంటంటే.. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. ఇదే సమయంలో మలబద్ధకాన్ని కూడా పోగొడుతుంది. అందుకే రోజువారి డైట్ లో తప్పనిసరిగా కివీ పండ్లు ఉండేలా చూసుకోవడం మంచిది. బొప్పాయి: కివీ తరవాత ఆ స్థాయిలో పోషకాలు అందిస్తుంది బొప్పాయి. బొప్పాయిలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. కంటి ఆరోగ్యానికి ఇది చాలా మంచిది. పైగా ఇందులో వాటర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఫలితంగా కాస్త తినగానే కడుపు నిండిపోయినట్టుగా అవుతుంది. ఈ కారణంగానే అనారోగ్యకరమైన ఆకలి తగ్గిపోతుంది. బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్‌గా బొప్పాయి తింటే చాలా మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా ఇవి అడ్డుకుంటాయి. బొప్పాయిలో ఉండే ఎంజైమ్స్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా పొట్టలో ఉబ్బరం, మలబద్ధకాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి. ఇందుకు ముఖ్య కారణం ఏంటంటే..కివీలాగానే బొప్పాయిలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫలితంగా జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. పైనాపిల్: పైనాపిల్ కూడా ఆరోగ్యాన్ని అందించడంలో ముందుంటుంది. ఇందులోనూ విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా రెగ్యులర్‌గా తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇదే సమయంలో పైనాపిల్‌లో మాంగనీస్ లాంటి మినరల్స్ ఉంటాయి. అన్నింటి కన్నా ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా ఉంటే చాలా త్వరగా జీర్ణం అవుతుంది. అంతే కాదు. బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ క్రియకు సహాయపడుతుంది. కండరాలు బలంగా మారడానికి పైనాపిల్ ఎంతగానో ఉపయోగపడుతుంది. పైనాపిల్ తో పాటు కీరదోసకాయలు కూడా చాలా బాగా ఉపయోగపడతాయి. చియా సీడ్స్: చియా సీడ్స్ ఉపయోగాలు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ రోజుల్లో చాలా మంది వీటిని విరివిగా వాడుతున్నారు. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. నీటిలో నానబెట్టడం వల్ల ఇవి జెల్‌గా మారతాయి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగవుతుంది. ముఖ్యంగా పేగులలో కదలికలు వచ్చి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది. చియా సీడ్స్ ఇంతగా ఉపయోగపడ డానికి కారణం ఏంటంటే..ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది డైజెస్టివ్ ఎంజైమ్స్‌ని విడుదల చేయడంలో తోడ్పడుతుంది. అయితే చియా సీడ్స్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీటిలో ఫైబర్ ఉంది కదా అని ఎక్కువ మొత్తంలో తీసుకుంటే పొట్ట ఉబ్బరం తగ్గక పోగా పెరుగుతుంది.

## జీవనశైలితో మెరుగైన ఆరోగ్యం!

శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో జీవక్రియ (మెటబాలిజం) కీలక పాత్ర పోషిస్తుంది. ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు ఇది. జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి వైద్య నిపుణులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నారు. ఈ పద్ధతులు మీ శరీరాన్ని తీవ్ర ఒత్తిడికి గురిచేయకుండా, సురక్షితమైన రీతిలో మీ జీవనశైలిని మార్చుకోవడానికి దోహద పడతాయి. ముఖ్యంగా, మితిమీరిన ఆహార నియంత్రణ పద్ధతులకు దూరంగా ఉండటం మంచిది. ఆరోగ్యకరమైన జీవక్రియకు సరైన పోషకాహారం కీలకం. నాణ్యమైన ప్రోటీన్‌ను తగినంతగా ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇది కండరాల నిర్మాణానికి సహాయపడటంతో పాటు, జీవక్రియ రేటును స్థిరంగా ఉంచుతుంది. ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వుల సమతు ల్యత ఉండే ఆహారాన్ని తీసు కోవడం ఉత్తమం. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు సమృద్ధిగా ఉండే ఆహార ప్రణాళిక మీ శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది. శారీరక శ్రమ జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర వహిస్తుంది. వైద్యుల సూచనల ప్రకారం, రెగ్యులర్ వ్యాయామం, ముఖ్యంగా స్ట్రెంగ్త్ ట్రైనింగ్ (బరువులు ఎత్తడం లేదా రెసిస్టెన్స్ బ్యాండ్‌లు ఉపయో గించడం) కండరాల నిర్మాణానికి సహాయపడుతుంది. కండర ద్రవ్యరాశి పెరగడం వల్ల విశ్రాంతి సమయంలో కూడా ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి, ఫలితంగా జీవక్రియ మెరుగుపడు తుంది. రోజువారీ నడక లేదా తేలికపాటి వ్యాయామాలను మీ దినచర్యలో భాగం చేసుకోవడం కూడా ప్రయోజనకరం. ఇక, తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ జీవక్రియకు అత్యంత అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతి రాత్రి 7 నుంచి 8 గంటలు నిద్రపోవడం ముఖ్యం. నిద్ర లేమి హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి, జీవక్రియను మందగింపజేస్తుంది. సరైన నిద్ర జీవక్రియ ప్రక్రియలను సరిచేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, యోగా వంటి పద్ధతులను అనుసరించడం వల్ల శారీరక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుంది. ఈ సాధారణ మార్పులు మెరుగైన జీవక్రియ ఆరోగ్యానికి, తద్వారా మంచి జీవితానికి దారి తీస్తాయి.



## చియా సీడ్స్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్


ఈ మధ్య కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. కొలెస్ట్రాల్, బరువు తగ్గించుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగానే డైట్‌లో మార్పులు చేర్పులు చేసుకుంటున్నారు. ముఖ్యంగా రకరకాల సీడ్స్‌కి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులో తప్పనిసరిగా కనిపించేవి చియా సీడ్స్. ఇందులో ఎన్నో పోషకాలున్నాయి. ముఖ్యంగా బరువు తగ్గడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టి తీసుకుంటే మలబద్ధకం సమస్య కూడా తీరిపోతుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ సరైన విధంగా వీటిని వాడడం తెలియకపోతే సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు అని హెల్త్ ఎక్స్ పర్ట్స్ వారిస్తున్నారు. మోతాదు మించి వాడడం వల్ల లాభాల కన్నా నష్టాలే ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. చియా సీడ్స్ అనగానే అందరూ చెప్పేమాట ఇదో సూపర్ ఫుడ్ అని. అలా అనడానికి కారణాలున్నాయి. ఎందుకంటే చియా సీడ్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇన్ని పోషకాలున్నాయి కదా అని ఎక్కువ మోతాదులో తీసుకుంటే మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు. ముఖ్యంగా ఎలా తీసుకోవాలో ఓ అవగాహన లేకుండా తింటే చాలా సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే వీటిని తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. చియా సీడ్స్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ లో ముందుగా మాట్లాడుకోవాల్సింది జీర్ణ సమస్యల గురించే. మామూలుగా అయితే ఇందులో ఫైబర్ ఉంటుంది. ఆహారం త్వరగా జీర్ణం కావడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే మాత్రం ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా సరిగ్గా నీరు తీసుకోకుండా కేవలం చియా సీడ్స్‌ని అధికంగా తినడం వల్ల పొట్ట ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. పొట్టలో నొప్పి వచ్చి ఇబ్బంది పడాల్సి వస్తుంది. సాధారణంగా చియా సీడ్స్‌ని నీటిలో నానబెట్టి మాత్రమే తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అందుకు ఓ కారణం ఉంది. నీటిలో ఈ సీడ్స్ వేసినప్పుడు మెల్లగా అదో జెల్ మాదిరిగా తయారవుతుంది. అప్పుడు తిన్నా ఎలాంటి ఇబ్బంది లేకుండా సులువుగా జీర్ణం అవుతుంది. కానీ..కొంత మంది తెలియకుండా నీటిలో నానబెట్టకుండా నేరుగా వీటిని తింటూ ఉంటారు. ఇలా తిన్నప్పుడు అవి సరిగ్గా జీర్ణం కావు. పదేపదే గొంతులోకి వచ్చినట్టుగా అవుతాయి. అంతే కాదు. ఇలా పొడిగా తినడం వల్ల నాలుక కోసుకు పోయినట్టుగా కూడా అవుతుంది. అందుకే తప్పనిసరిగా వీటిని నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. ఇక చియా సీడ్స్‌ని చాలా మంది పాల ఉత్పత్తులతో కలిపి తింటూ ఉంటారు. మామూలుగానే నీటిలో వేసినప్పుడు ఈ గింజలు ఉబ్బుతాయి. జెల్‌గా మారతాయి. అయితే..పాలు, లేదా పాల ఉత్పత్తులతో కలిపినప్పుడు ఇవి మరింత మందంగా తయారవుతాయి. ఫలితంగా వీటిని తినడానికి చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. అంతే కాదు. ఇవి మందంగా తయారవడం వల్ల తొందరగా జీర్ణం కూడా కావు. ఫలితంగా పొట్ట అంతా పట్టేసినట్టుగా తయారవుతుంది.



ఇందాకే చెప్పుకున్నట్టుగా చియా సీడ్స్ లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి గుండెకి చాలా మంచి చేస్తాయి. ఎందుకంటే..బ్లడ్ ప్రెజర్ ని తగ్గించడంలో ఇవి ఎంతో తోడ్పడతాయి. చియా సీడ్స్ అందరికీ మంచివే అయినా లోబీపీతో ఇబ్బందులు పడుతున్న వారిలో మాత్రం సైడ్ ఎఫెక్ట్స్‌కి దారి తీస్తుండవచ్చు. ఎందుకంటే చియా సీడ్స్ కారణంగా బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. ఇప్పటికే లోబీపీ సమస్యకు మందులు వాడుతున్న వారు చియా సీడ్స్ తింటే బీపీ మరింత పడిపోతుంది. ఇది చాలా ప్రమాదకరం. అందుకే లోబీపీ ఉన్న వారు ఎట్టి పరిస్థితుల్లోనూ చియా సీడ్స్ ని తినకూడదు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..చియా సీడ్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అయితే చాలా మంది వెజిటబుల్ సలాడ్ తో పాటు చియా సీడ్స్ తీసుకుంటారు. అయితే ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలతో పాటు చియా సీడ్స్ తీసుకుంటే ఫైబర్ కంటెంట్ ఎక్కువైపోతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. చియా సీడ్స్ లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కేవలం బ్లడ్ ప్రెజర్ ని తగ్గించడమే కాదు. రక్తాన్ని కూడా పల్చగా మార్చేస్తుంది. ఇప్పటికే ఈ సమస్య ఉండి మెడిసిన్ వేసుకుంటున్న వారు చియా సీడ్స్ అతిగా తింటే రక్తం మరీ పల్చగా మారిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్ని సార్లు ఇది బ్లీడింగ్ అయ్యే ముప్పు కూడా ఉంటుంది. అంతే కాదు. కొన్నిరకాల పండ్లతో కలిపి చియా సీడ్స్ అసలు తీసుకోకూడదు. అసిడిక్ నేచర్ ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి అసలు తినకూడదు. అంటే సిట్రస్ ఫ్రూట్..నారింజ, ద్రాక్ష లాంటి పండ్లతో కలిపి తిన్నప్పుడు జీర్ణ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలుంటాయి. వీటిలో ఉండే అసిడిటీ పొట్టలో ఉబ్బరం, గ్యాస్ కి దారి తీస్తాయి. అందుకే వీలైనంత వరకూ ఈ పండ్లతో కలిపి తినకపోవడమే మంచిది. అయితే అరటి పండ్లు, యాపిల్స్ తో కలిపి తీసుకుంటే మాత్రం ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు అని ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు. కొంత మందికి చియా సీడ్స్ తినడం వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చర్మంపై దద్దులు వస్తాయి. దీంతో పాటు కళ్లలో నుంచి నీరు కారడం కూడా తలెత్తుతుంది. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడతారు. కొంత మందికి ఆవాలు, నువ్వులు కూడా పడవు. వెంటనే అలెర్జీ వచ్చేస్తుంది. అలాంటి వాళ్లు వీలైనంత వరకూ చియా సీడ్స్ కి దూరంగా ఉండడమే మంచిది. ఇక చియా సీడ్స్ లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. డైట్ లో ఉన్న వారు మరీ అతిగా ఈ సీడ్స్ తినడం వల్ల కేలరీలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. ఫలితంగా క్రమంగా బరువు పెరుగుతారు. సరైన ఫిజికల్ యాక్టివిటీ లేకుండా చియా సీడ్స్ అతిగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

## ఐరన్ తక్కువైతే ఇలా ప్రభావం చూపుతుంది!

రక్తహీనత (అనీమియా) అనేది చాలా మంది చిన్న సమస్యగా భావించినప్పటికీ, వైద్య నిపుణుల ప్రకారం ఇది శరీరానికి ముప్పు తెచ్చే 'నిశ్శబ్ద వ్యాధి'. మన శరీరంలోని ప్రతి అవయవానికి ఆక్సిజన్ సరఫరా రక్తం ద్వారా జరుగుతుంది. అయితే రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి తగ్గిపోతే దానిని రక్తహీనత అంటారు. హీమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల పలు రకాల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి.వైద్యులు చెబుతున్నట్లుగా, చాలామంది రక్తహీనతను పెద్ద సమస్యగా భావించరు, కానీ వాస్తవానికి ఇది చాలా తీవ్రమైన పరిస్థితి. తాజా గణాంకాల ప్రకారం భారతదేశంలో పురుషుల్లో సుమారు 25 శాతం, మహిళల్లో 57 శాతం, పిల్లల్లో 67 శాతం, గర్భిణీల్లో 52 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.రక్తహీనత ఉన్నవారిలో శరీర శక్తి తగ్గిపోవడం, అలసట, నిరుత్సాహం, గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కాళ్ల వాపు వంటి లక్షణాలు తరచూ కనిపిస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గిపోవడంతో చిన్న వ్యాధులే తీవ్రమైన సమస్యలుగా మారే అవకాశం ఉంటుంది. రక్తహీనత అధికమైతే గుండెపై అదనపు ఒత్తిడి పడి, గుండె వాపు లేదా ఇతర హృదయ సంబంధిత సమస్యలు రావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చాలామంది తినే ఆహారం సరిపోకపోవడం వల్ల రక్తం తగ్గిపోతుందని భావిస్తారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం, రక్తహీనత ఉన్నవారిలో ఆకలి తగ్గడం వల్లే ఆహారం తినే పరిమాణం తగ్గుతుందంటున్నారు. ముఖ్యంగా మహిళల్లో నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, హార్మోన్ల అసమతుల్యత (ఉదాహరణకు థైరాయిడ్), గర్భసంచి గడ్డలు వంటి పరిస్థితులు రక్తహీనతకు దారితీస్తాయి.గర్భిణీ స్త్రీల విషయంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. రక్తహీనతతో బాధపడే తల్లులకు పుట్టే శిశువులు తక్కువ బరువుతో పుడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే ప్రసవానంతరం తల్లులు తీవ్ర నీరసం, బలహీనతతో బాధపడే ప్రమాదం ఉంది.ఇక ఇతర వైద్య కారణాల్లో కడుపులో అల్సర్, క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా రక్తహీనతకు కారణమవుతాయి. శరీరంలో ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాల లోపం కూడా ఈ సమస్యను పెంచుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రక్తహీనతను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏవైనా లక్షణాలు గమనించిన వెంటనే వైద్యుని సంప్రదించి సరైన రక్తపరీక్షలు చేయించుకోవాలి.



ఆహారంలో ఇనుము సమృద్ధిగా ఉండే పదార్థాలు, పాలకూర, బీట్‌రూట్, జాగ్రి (బెల్లం), ఆకుకూరలు, పొడి పండ్లు చేర్చుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# సినిమా

## సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్'




లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్యూడ్'తో దీపావళికి ప్రేక్షకుల ముం దుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. శుక్రవారం తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "-ఇది డిఫరెంట్ లవ్ స్టోరీ. చాలా కొత్త కథలాగా అనిపిస్తుంది. అద్భుతమైన సన్నివేశాలు ఉంటాయి. అలాగే భావోద్వేగ సన్నివేశాలు కూడా ఉంటాయి. - డైరెక్టర్ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుందని నమ్మకంగా ఉంది. కథలో ఎంత కావాలో అంతే మోతాదులో ఇందులో ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. డ్యూడ్ ఈ కథకు సరైన టైటిల్. - తమిళ్‌తో సమానంగా తెలుగులో ఈ సినిమా ఆడుతుందని నమ్మకం ఉంది. ఇది మన ఎమోషన్స్ కి తగ్గట్టుగా ఉండే సినిమా. ఇది యూత్‌తో పాటు ఫ్యామిలీ కూడా చూసే సినిమా. తప్పకుండా చాలా కొత్తగా, ఆసక్తికరంగా ఉంటుంది. ఇది సఖి లాంటి ఫ్యామిలీ మూవీ. చాలా యూత్‌ఫుల్ సన్నివేశాలు ఉంటాయి.

## ఎమోషనల్ వార్‌ని చూడబోతున్నారు



'మిరాయ్' లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఈనెల 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'ఈరోజు చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. 17న సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్‌కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్‌గా చెప్తున్నానో సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. మన ఎమోషన్స్ మన కంట్రోల్‌లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే 17న థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్‌ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్. బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన, ఎయిర్ క్రాఫ్ట్ వెళ్లినా దానిలోకి లాగేసుకుంటుంది. ఈ సినిమా కూడా అలాంటి లవ్ ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది' అని తెలిపారు. 'ఇది చాలా స్పెషల్ ఫిలిం. నాకు కథ చాలా నచ్చింది.

## హృతిక్‌కు హైకోర్టులో ఊరట..

ప్రముఖ బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తన ఫోటోలను వాడుతున్నారని ఆయన కోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఆయనకు కోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఇకపై అనుమతి లేకుండా హృతిక్ ఫోటోలు వాడడానికి వీల్లేదని కోర్టు ఆదేశించింది. వెంటనే హృతిక్ ఫోటోలను తొలగించాలని ఇ-కామర్స్ వెబ్‌సైట్లకు సూచించింది. అయితే అనుమతి లేకుండా తన వాయిస్, ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్, ఫ్యాన్స్ పేజీలలో ఉపయోగించుకుంటున్నారని హృతిక్ చేసిన ఆరోపణలను కోర్టు తోసిపుచ్చింది. అభిమానుల పేజీలలో వాడుకునేందుకు ప్రస్తుతానికి



అనుమతి ఇచ్చింది. హృతిక్ పేరు, డ్యాన్స్ వీడియోలతో ట్యుటోరియల్స్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని నటుడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం వారు ప్రజలకు నేర్పించడం కోసం ఆ డ్యాన్స్ వీడియోలను ఉపయోగిస్తున్నారని తెలిపింది. అందులో వాణిజ్య ప్రయోజనం ఏమాత్రం లేదని.. ఎవరైనా ఉపయోగించుకోవచ్చని పేర్కొంది.

## మరోసారి డైరెక్టర్‌తో ఆ స్టార్ హీరో గొడవ..

కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ వరుస సినిమాలతో పాటు పలు వివాదాల్లో నిలుస్తుంటారు. దర్శకులతో అభిప్రాయ బేధాలు రావడంతో పలు చిత్రాలు ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా, విశాల్ చుట్టూ ఓ వివాదం తిరుగుతుంది. మరోసారి ఓ దర్శకుడితో ఆయన గొడవ పడినట్లు సమాచారం. దీంతో భారీ ప్రాజెక్ట్ మధ్యలో షూటింగ్ ఆగిపోయినట్లు టాక్. అసలు విషయంలోకి వెళితే.. డైరెక్టర్ రవి అరుసు, విశాల్ కాంబోలో 'మకుటం' సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన కొంత మేరకు చిత్రీకరణ కూడా పూర్తి అయింది. ఇందులో దుషారా విజయన్, అంజలి హీరోయిన్లుగా నటిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఆర్బీ చౌదరి ప్రతిష్టాత్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. విశాల్ కెరీర్‌లో 35వ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. ఇటీవల మోషన్ పోస్టర్‌ను కూడా రిలీజ్ అయి మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. ఇక ఈ మూవీలో విశాల్ ట్రిపుల్ రోల్‌లో



కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. రవి అరుసు, విశాల్ మధ్య గొడవలు తలెత్తినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ గొడవలకి అసలు కారణం ఏంటో తెలియనప్పటికీ 'మకుటం' సినిమా ఆగిపోయినట్లు సమాచారం. ఈ చిత్రానికి కొత్త దర్శకుడెవరైనా వస్తారా? లేక విశాలే డైరెక్ట్ చేస్తాడా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

## ఫ్యామిలీతో రండి.. అందరినీ నవ్విస్తాం



బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ప్రియదర్శి, నిహారిక హీరో హీరోయిన్లు. విజయేందర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నేడు (గురువారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో బుధవారం సాయం త్రం ప్రీమియర్లతో ఆడియెన్స్ ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. సమర్పకుడు బన్నీ వాస్ మాట్లాడుతూ,' ప్రీమియర్లకు మంచి స్పందన వస్తోంది. డిమాండ్ పెరుగుతుండటంతో స్క్రీన్లను పెంచుకుంటూ వెళ్తున్నాం. అయితే ప్రీమియర్లతో రిస్క్ కూడా ఉం టుంది. ఆ రిస్క్‌ని కూడా నేను తీసుకునేందుకు సిద్దంగా ఉన్నాను. దీపావళి పండుగ 21 అయితే.. నవ్వుల పండుగ మాత్రం ఈ రోజు సాయంత్రం మా ప్రీమియర్లతో స్టార్ట్ అయ్యింది. అందరూ ఫ్యామిలీతో సినిమాకు రండి.. హాయిగా నవ్వించి బయటకు పంపిస్తాం. మా సినిమా మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ చేస్తున్నారు. కానీ మనలో ఎవ్వరూ మాట్లాడటం లేదు. అందుకే నేను గట్టిగా, ఎమోషనల్‌గా రెస్పాండ్ అయ్యాను. కొంత మంది నిర్మాతలు తెలిసో తెలియక ఇలాంటి నెగెటివ్ క్యాంపైన్‌లను సపోర్ట్ చేస్తున్నారు. పక్క సినిమాని తొక్కాలని చూడటం మాత్రం చాలా తప్పు. ఒక మూవీని తొక్కితేనే ఇంకో మూవీ ఆడుతుంది అని అనుకోవడం మూర?త్వం. నా చేతిలో ఉన్న థియేటర్లకి కూడా మిగిలిన చిత్రాలకు ఛాన్స్ ఇచ్చాను. నా మూవీని రెండు షోలు వేస్తే.. మిగతా చిత్రాలకు రెండు షోలు ఇస్తున్నాను. అన్ని సినిమాలు బాగుండాలి.. అన్ని చిత్రాలు ఆడాలన్నదే నా ఉద్దేశం.

## 'మైసా'కి జేక్స్ బిజోయ్ మ్యూజిక్

ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా'తో హీరోయిన్ రష్మిక మందన్న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ ఓ ఆసక్తికర అప్డేట్ ఇచ్చారు. బ్లాక్ బస్టర్ 'సరిపోదా శనివారం' ఫేం జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. 'సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్‌గా గ్రాండ్ స్కేల్‌లో ఉండబోతుంది. గోండ్ తెగల బ్యాక్ డ్రాప్‌లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల్ని అలరించనుంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్‌లో సర్‌ప్రైజ్ చేయనుంది. సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తుండగా, 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ యాక్షన్ కొరియోగ్రఫీని డిజైన్ చేస్తున్నారు. ఈ సినిమా అన్ని వర్గాలనూ ఆకట్టుకుంటుంది' అని చిత్ర యూనిట్ చెప్పింది.



## బండ్ల గణేష్ సంచలన ట్వీట్..

టాలీవుడ్ ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదో ఒక పోస్ట్ పెట్టి, వార్తల్లో నిలుస్తూ ఉంటారు బండ్ల గణేష్.అదే సమయంలో ఏదైనా సినిమా ఫంక్షన్ కు వెళ్తే ఖచ్చితంగా పవన్ కళ్యాణ్ ప్రస్తావన తీసి తెగ పొగిడేస్తుంటారు. ఇక బండ్ల గణేష్ ఎప్పుడైనా టీవీ డిబేట్లో కూర్చుంటే పెద్ద వివాదమే జరుగుతూ ఉంటుంది. అలాంటి సంఘటనలు చాలానే ఉన్నాయి.అయితే అలాంటి బండ్ల గణేష్ తాజాగా సంచలన పోస్ట్ పెట్టారు. అది పీకుతా, ఇది పీకుతా అని చెప్పాల్సిన పనిలేదు... మాటలు మన చేతిలో ఉన్నప్పటికీ, ఆట ఎవరిదో జనాలు తీర్మాని స్తారు అంటూ పోస్ట్ పెట్టారు. బండ్ల గణేష్ ఈ పోస్టు పెట్టగానే క్షణం ల్లోనే వైరల్‌గా మారింది. దీంతో సినిమా అభిమానులు, నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. బండ్ల గణేష్ ఎవరినో ఉద్దేశించి కావాలనే ఈ పోస్ట్



పెట్టాడని కామెంట్స్ పెడుతున్నారు. మొన్న బన్నీ వాసు చేసిన కామెంట్లకు ఇప్పుడు బండ్ల గణేష్ పరోక్షంగా స్పందిం చాడని మరి కొంత మంది పేర్కొంటున్నారు. అనవసరంగా బన్నీ వాసును గెలకకూడదని మరి కొంత మంది సూచిస్తున్నారు. బన్నీ వాసు నిర్మాణంలో వచ్చిన లేటెస్ట్ మూవీ మిత్ర మండలి. ఈ సినిమా ప్రమోషన్స్ సందర్భంగా బన్నీ వాసు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది తన సినిమాపై నెగటివ్ ప్రచారం చేస్తున్నారని, వాళ్లు తన వెంట్రుక కూడా పీకలేరని ఆయన వార్నింగ్ ఇచ్చారు. బన్నీ వాసు ఈ వ్యాఖ్యలు చేసిన రెండు రోజులకే బండ్ల గణేష్ కౌంటర్ ఇచ్చినట్లు చెబుతున్నారు.

## కృతి సనన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ కృతి సనన్ 'తేరే ఇష్క్ మే' మూవీతో రాబోతుంది. ఇందులో స్టార్ హీరో ధనుష్ సరసన రొమాన్స్ చేయనుంది. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో రాబోతుంది. ఈ లవ్ స్టోరీ నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో పాటు మరో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇక కృతి సనన్ ఓ వైపు షూటింగ్స్‌లో పాల్గొంటూ బిజీగా ఉన్నప్పటికీ పలు ఈవెంట్లకు వెళ్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా, బెర్లిన్‌లో జరిగిన వరల్డ్ హెల్త్ సమ్మిట్‌లో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేసింది. "మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం చాలా ఉంది. ప్రపంచ జనాభాతో పోల్చుకుంటే.. దాదాపు సగం మంది మహిళల వైద్యానికి సరిపడా నిధులు ఉండడం లేదు.



# ప్రజల ఓటుతో రాష్ట్ర మరియు రాయలసీమ అభివృద్ధి



టిడిపి నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కడప అక్టోబర్ 17 వుదయం న్యూస్

ప్రజల ఒక్క ఓటుతో చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేవిదంగా అభివృద్ధి,సంక్షేమము,ప్రాజెక్టులు, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో పరుగులు పెడుతున్నాయని కడప తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో 13429 కోట్లతో ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పీఎం మోదీ ప్రారంభోత్సవాలు చేశారని దానిమూలంగా రాయలసీమ లో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.కడప - రేణికుంట రోడ్డు 82 కోట్లు, కడప - నెల్లూరు - చూనియంపల్లి రోడ్డు 286 కోట్లు, కొప్పర్తి పరిశ్రమ వాడ, ఓర్వకల్లు కు 4922 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు.జీఎస్టీ మూలంగా రాష్ట్ర ప్రభుత్వమునకు 8000 కోట్లు నష్టం అయినప్పటిక ఒక కుటుంబానికి ఏడాదికి 15000/- రూ. అదా అవుతుందని తెలిపారు.గూగుల్ డేటా సెంటర్ రావడం తో ఆంధ్రప్రదేశ్ కు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని, ఏర్పాటు మూలంగా 87500 కోట్లు పెట్టు బడులు దానిమూలంగా ఒక లక్ష్యా డెబ్బై అయిదు వేలు ఉద్యోగాలు విడతలవారీగా రాబోవుతున్నాయని ఇది ఏపీ కి తలమాణికం అన్నారు.చంద్రబాబు నాయకత్వన నన్నూరు లో జరిగిన సభకు 3 లక్షలమంది హాజరయ్యారని జీఎస్టీ మూలంగా ప్రజల్లో అవగాహనా వచ్చిందని అన్నారు.విధ్యుత్ రంగం, జాతీయ రహదారుల, రైల్వే, వాణిజ్య ప్రాజెక్టు లు ప్రధాని, ముఖ్యమంత్రి పరంభించారని కార్యరూపం దాల్చబోతున్నాయని స్పష్టం చేశారు.

# ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలి

- ఈ పంట నమోదు సక్రమంగా జరగాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో :ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖరీఫ్ సీజన్ లో వేసిన ఉల్లి పంటకు సంబంధించి గ్రామాల వారిగా పంట కోత షెడ్యూల్ మరియు వాటిని మార్కెటింగ్ చేసే విధానం పై మరియు రబీ సీజన్ లో వేసే పంటల ప్రణాళిక పై రైతులకు అవగాహన కల్పించే అంశం పై గ్రామ,మండల స్థాయి, డివిజన్ స్థాయి వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో నాటిన ఉల్లి పంటకు సంబంధించి, పంట కోత ఒకేసారి జరిగి, మార్కెట్ కి తీసుకుని రాకుండా, 110-120 రోజులు దాటిన తర్వాతే పంట కోత తీసే విధంగా వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు పర్యవేక్షించాలన్నారు. కోత కోసిన వెంటనే మార్కెట్ కి తీసుకొని రాకుండా ఉల్లిగడ్డ ను పొలంలో బాగా అరబెట్టడం వలన గడ్డల నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, అదే విధంగా గ్రేడింగ్ కూడా చేసుకునే విధంగా చూడాలని సూచించారు. ఆ విధంగా కాని పక్షంలో, నాణ్యత దెబ్బతిని మార్కెట్ లో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుందన్నారు... ఈ అంశం పై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా ఉల్లి కి సంబంధించి మన రాష్ట్రం లోను, ఇతర రాష్ట్రాలలోను మార్కెట్ ధరలు పరిశీలించి, గ్రామాలలోని రైతులకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘముల ద్వారా మార్కెట్ చేసే విధంగా వాటిని బలోపేతం చేయాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో నాసిరకమైన విత్తనం వేసే ప్రాంతాలలో, అధిక దిగుబడి నిచ్చే మేలు రకాలను ప్రోత్సహించాలని, వాటి ద్వారా గడ్డ నాణ్యత తో పాటు, అధిక దిగుబడి రావటం ద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందనని సూచించారు. రబీ సీజన్ లో విత్తన ఉత్పత్తి లో బాగంగా, నేషనల్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వారి వద్ద ఉన్న మెరుగైన రకాలను ఆయా గ్రామాలలో గుర్తించిన రైతులకు ఇచ్చి విత్తన ఉత్పత్తిని చేపట్టాలని




కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.. నీటివనరుల కింద సాగు అయ్యే పంటలకు డ్రిప్ ఇరిగేషన్ పెట్టించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండల అధికారులతోనూ, రైతు సేవ కేంద్రాలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ/ఉద్యాన శాఖ సహాయకులతో ఆయా గ్రామాలలో వేసే పంటల సరళి పై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ పంట నమోదు సక్రమంగా జరగాలని, ప్రతి రైతుతో క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముందుగా మీటింగ్ కు హాజరైన నేషనల్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధికారి శరవణన్, ఉద్యాన పరిశోదన స్థానం నుండి వచ్చిన శాస్త్రవేత్తదీపిక రెడ్డి మరియు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి రాబోయే రోజులలో ఉల్లి పంట పై చేపట్టవలసిన సాంకేతిక పద్దతుల గురించి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్, విజిలెన్స్ ఏ ఒ, వి%డ%ఈ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సారైటీ లో టెక్నోహోలిక్స్ 2కె25




ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి)

ఎస్సారైటీ లో టెక్నోహోలిక్స్ 2కె25సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం టెక్నోహోలిక్స్ 2కె25(నేషనల్ లెవెల్ టెక్నికల్ సింఫోసియం) నిర్వహించడం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా మా కళాశాల వేదికగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు కళాశాల యాజమాన్యం వారి సహకారం లభిస్తుందని, వివిధ పట్టణాల నుంచి ఆయా కాలేజీల విద్యార్థులు దాదాపు 800 మంది పాల్గొనడం జరిగినదని అన్నారు. ఇందులో 1. పేపర్ ప్రజెంటేషన్, 2. టెక్నికల్ క్విజ్, 3. కోడింగ్ కాంటెస్ట్, 4. లీడర్షిప్ లీగ్,5. మార్కెటింగ్ మైండ్స్,6. వెంచర్ విస్టా ఈవెంట్స్ బీటెక్ మరియు ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని వారి వారి టెక్నికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా అకాడమిక్ డెవలప్మెంట్ తో పాటు విద్యార్థులు కెరీర్ కోసము ఒక ప్రణాళికబద్ధమైన లక్ష్యము ఏర్పరచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈవెంట్లలో న్యాయ నిర్ణేతల నిర్ణయించిన వారికి మొదటి బహుమతిగా 2000, ద్వితీయ బహుమతి 1500, తృతీయ బహుమతిగా 1000 మరియు కన్సోలేషన్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డిహెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

- ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ..
- విద్యుత్ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే మేము అండగా మేము సిద్ధమే




కడప, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి) స్థానిక కడప పట్టణం నందు శుక్రవారం విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజయవాడలోని విద్యుత్ సౌదా దగ్గర జరుగుతున్న చర్చలు విజయవంతం కావాలని వారికి మద్దతుగా ఏపీ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కడప జిల్లా కడప నగరంలోని విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బి ఎన్ నాగ సుబ్బయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనిటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి స్ట్రగుల్ కమిటీ చైర్మన్ హాజరై మాట్లాడుతూఏపీ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే అండగా మేము సిద్ధమే.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనేది చిరకాల కోరిక, న్యాయమైన డిమాండ్ దానికి ఉన్న అడ్డంకులు ఏమిటి, నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు 192 కోట్లు మిగులుతాయి, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చు, పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చు సంస్థకు కూడా ప్రయోజనమే వాటికున్న అడ్డంకు లేంటి? ప్రభుత్వం, యాజమాన్యం చెప్పాలి అన్నారు యూనియన్ డిస్కం అధ్యక్షులు ఎన్ శివశంకర్ మాట్లాడుతూ సంస్థలో విలీనం వల్ల కార్మికులు లెక్క కట్టి దీనివల్ల సంస్థకు లాభం అంటుంటే నష్టం వచ్చే పనుల వైపు యాజమాన్యం, ప్రభుత్వాలు ఎందుకు మొగ్గు చూపుతున్నాయి?గ్రేడ్.2 జె ఎల్ ఎం కు ఎ పి ఎస్ ఈ బి సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింపచేయడానికి వచ్చే ఇబ్బందులు ఏంటీ ? 1.2.99 తర్వాత జాయిన్ అయిన కార్మిక ఉద్యోగుల పాత పెన్షన్ కోసం కమిటీ వేశారు అదిగో వచ్చే ఇదిగో ఇచ్చే! అంటూ 20 సంవత్సరాలు తరువాత మీకు రాదు అన్నారు. కాంట్రాక్టు యూనియన్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ చట్టాలు మార్చామన్నారు, నిన్న మొన్న ఎంపికైన కోట్ల కు పడగలెత్తిన ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా రెండు మూడు పెన్షన్లు ఎలా ఇస్తున్నారు ? చట్టాలు మా కోసం చేస్తున్నారా? అన్ని పార్టీల ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా చట్టాలు మారుతున్నప్పుడు, కార్మిక వర్గం కోసం కోసం చట్టాలు మార్చండి. పెన్షన్ బిక్ష కాదు అది కార్మిక ఉద్యోగుల హక్కుసంస్కరణల పేరుతో ఇష్టానుసారం జే ఎల్ ఎం గ్రేడ్ 2 లని, డేటా ఎంట్రీ ఆపరేటర్లని, రకరకాల పేర్లు, రకరకాల స్కేలుల్లో యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రైవేటీకరణలో భాగంగా జరుగుతున్నాయని, గత ప్రభుత్వ విధానాన్ని, ప్రస్తుత ప్రభుత్వము అమలు చేస్తుందని కార్మిక, ఉద్యోగులందరూ గ్రహించారు.కార్మిక ,ఉద్యోగుల పోట్టగొట్టే , విద్యుత్ సంస్థను ప్రైవేటు వారికి కట్టబెట్టే 9.10.25 న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయబ్ రసూల్ మాట్లాడుతూసంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి సృష్టించిన, కాంట్రాక్ట్ వర్కర్, జే ఎల్ ఎం గ్రేడ్ 2, పీస్ రెట్ వర్కర్ల ప్రయోజనాల కోసం, అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని. స్ట్రగుల్ కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేంద్ర ,శివకుమార్ నాగ మల్లయ్య రియాజ్ బండి రామ్మోహన్ పిసి కొండయ్య, నరసింహులు గోపి రవికుమార్ చెన్నకృష్ణ, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగంగా వున్న రూములు పునరుద్ధరణ.



చింతూరు, అక్టోబర్ 17 వుదయం న్యూస్ : సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ ఆధ్వర్యంలో, అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని చింతూరు డివిజన్‌లో ఉన్న మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఐదు రూములను పునరుద్ధరించారు. ఈ రూములు ఇంతకు ముందు నిరుపయోగం లో ఉండగా, రూ. 1.4 లక్షల వ్యయంతో పునరుద్ధరించబడ్డాయి. పునరుద్ధరించిన ఈ గదులు ఇప్పుడు ఇన్‌పేషెంట్ సౌకర్యాల కోసం మరియు ఇతర అవసరాలకు ఉపయోగించబడతాయి. దీని ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రి సామర్థ్యం మరింతగా పెరిగింది.ఈ పునరుద్ధరణ కార్యక్రమం శుభంనొక్వల్ .ప్రాజెక్టు అధికారి , చింతూరు వారి అనుమతి తో ఏ ఆర్ సి శ్రేవ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సి ఎస్ ఆర్ సహకారంతో సమారిటన్స్ ఫర్ ది నేషన్ ఎన్జీవో విజయవంతంగా అమలు చేసింది. పునరుద్ధరించిన ఈ గదులను ఈ రోజు డా. పి. పుల్లయ్య , జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి చింతూరు వారు పిహెచ్ సి సిబ్బంది, సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీరామ్ కుమార్ మరియు వాలంటీర్లు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి మోతుగూడెం వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# పప్పనపల్లి పంచాయతీలో అధిక వర్షపు నీటిలో వున్న 400 ఎకరాల పంట చేలను పట్టించుకోరా




మైదుకూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి) మైదుకూరు మండలం పప్పనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఓబులాపురం, పప్పనపల్లె, చే ర్లోపల్లి గ్రామాలలో వర్షాలతో వర్షపు నీరు ఉల్లి, పసుపు, అరటి వంటి పంటలు పెట్టిన రైతులపొలాల్లోనే నీరు అలాగే ఉండడంతో రైతులు మమ్మల్ని ఆదుకునే వారే లేరా అని రైతు సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ బాట ఈరోజు పప్పనపల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో జరగడంతో రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ, నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడితో రైతులు ఆవేదన చెందారు. రైతుల ఆవేదన విన్న రమణ మాట్లాడుతూ పొలాల నుండి నీరు తొలగించేందుకు అవకాశం ఉన్న రెవెన్యూ అధికారులు ప్రయత్నించకపోవడం రైతులను పట్టించుకోకపోవడం దారుణమని, వెంటనే ప్రభుత్వ అధికారులు పై గ్రామాలు పర్యటించి రైతులు,ప్రజలతో కలసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేకపోతేరేపటి రోజు నుండి రైతు సేవా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు మొదలుపెడతామని రమణ తెలియజేశారు. ఈరోజు జరిగిన ఈ గ్రామబాట కార్యక్రమంలో రైతులు మూలే. చంద్రారెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులు, పిచ్చిరెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, మౌళి రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి) స్థానిక పొద్దుటూరు పట్టణం నందు ఎమ్మార్వో కార్యాలయం నందు శుక్రవారం జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జర్నలిస్టులు ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛ పై దాడిని ఖండిస్తున్నాం అని సాక్షిపై దాడిని ఖండిస్తున్నాం అని జర్నలిస్టు ల ఐక్యత వర్ధిల్లాల్లి అని వారు అన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు పత్రికా కార్యాలయాలపై దాడులు, విలేకరులను విచారణ పేరుతో పార్టీనీ అంటకట్టి ఇబ్బంది పెట్టడం సరికాదు అని అన్నారు.విలేకరుల పై దాడులు సరికాదు అని విలేకరి తన వృత్తిధర్మం పాటిస్తారు అని వారు అన్నారు.గతంలో విలేకరుల ను హత్య కూడా చేశారు అని ఇలాంటి తరుణాల్లో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఖండించాలి అని మండిపడ్డారు. అంతేకాకుండా నిజాలను ప్రజలకు తెలపే విలేకరుల పై దాడులు సరికాదు ఆఅన్నారు.

# గడువు ముగిసేలోగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించండి

- ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశం

కర్నూలు అక్టోబర్ 17 వుదయం న్యూస్ బ్యూరో :నగరంలో అనధికారిక లేఅవుట్లను ఈ నెల 23 లోపు క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రజలను కోరారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు: అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి విశేష స్పందన లభించిందని, రెండు విడతల్లో 1,180 దరఖాస్తులు



అందుకున్నట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే, దరఖాస్తులు వేగంగా ఇవ్వాలని ప్రజలకు కోరారు.కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష్, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్వర్యంలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేయండి



జిల్లాలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయండిప్రొద్దుటూరు, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి) ఈ నెల 22 నుండి నవంబర్ 12 వరకు జరగనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల పీటర్ మాట్లాడుతూ, సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య ఎడారి ద్రాక్షలా మారిందని అన్నారు. జిల్లాలోని ప్రధాన మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాలలో, విద్యార్థులు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటీఐ లేదా ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్నారు మరియు వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అనేక పోరాటాల తర్వాత సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, %దీజ, రాజ, రా% హాస్టళ్లు, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంగా ఉండటం మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత పెరుగుతుండటం వాస్తవం. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు సమస్యల కోసం బస్సు యాత్ర కొనసాగిస్తున్నాం. ప్రొద్దుటూరు సంయుక్త కార్యదర్శి నాని మరియు ధనుష్, స్టెఫిన్,తౌసిఫ్ తధితరులు పాల్గొన్నారు.

వుదయం

శనివారం, అక్టోబర్ 18, 2025

# రాయలసీమను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ప్రచార, ఆర్భాటాలే తప్ప రాయలసీమకు ఒరిగిందేమీ లేదు.

## బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): గతంలో దేశంలోని 100 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కార్యక్రమం చేపట్టిన కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, ఆ కార్యక్రమం అమలు చెయ్యడంలో విఫలమయ్యిందని విమర్శించిన ప్రధానమంత్రి , ఇప్పుడు కర్నూలు సభలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ అమలుపై ఒక్క మాట ప్రస్తావించకపోవడం రాయలసీమ వాసులకు తీవ్ర నిరాశ కలిగించిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..ఎనిమిదేళ్లుగా ప్రజలపై భారంగా జీఎస్టీ పన్నులు విధించిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా స్వల్ప పన్ను తగ్గింపును "ప్రజలకు లాభం"గా ప్రదర్శిస్తూ "జీఎస్టీ 2 వారోత్సవ ప్రారంభ సభ" ద్వారా ప్రధానమంత్రి ప్రచారం చేయడం ప్రజలను మోసపరిచే ప్రయత్నంగా ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగించుకోవడం, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరింత భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన మూడు ప్రధాన తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
హైదరాబాదు రాజధానిని 10 సంవత్సరాలపాటు



కొనసాగించకుండా తొందరపడి అమరావతికి తరలించడం,. కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును రాష్ట్రం స్వయంగా చేపట్టడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మించి సంక్షేమ పథకాలు చేపట్టడం. ఈ నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లి అభివద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా చిన్నచిన్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగించలేని స్థితి ఏర్పడిందని బొజ్జా పేర్కొన్నారు. ఉదాహరణకు ఏడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణకు కేవలం 3 కోట్ల రూపాయలు కేటాయించడానికీ ప్రభుత్వానికి చేతగాకపోయిందని, అదే విధంగా, రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులలో రెండు నుండి పది శాతం పనులు పూర్తి చేయడానికి అవసరమైన 1,500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయలేకపోయిందనీ.. ఈ కారణంగా 7 లక్షల ఎకరాల సాగునీటి సదుపాయం అందకుండా రైతులు నష్టపోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి పర్యటనకు వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కూడా, రాయలసీమ రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న కరువు, నీటి కొరత, వలస సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. లక్షలాది ప్రజల ఆకాంక్ష అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లను రాయలసీమలో ఏర్పాటుపై ప్రకటన రాకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి బహిర్గతం అయిందని బొజ్జా ఘాటుగా విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి పట్ల ప్రధానమంత్రి నుంచి ఏ విధమైన ప్రకటన రాకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశ కలిగించిందని బొజ్జా దశరథ రామిరెడ్డి తెలిపారు.

# ఆరోగ్య శాఖ మంత్రి సొంతూరు లో ప్రభుత్వాసుపత్రి అధ్వానం...

## డి సి హెచ్ ఓ నామమాత్రం తనిఖీలు

## ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పగిలిపోయిన ఫ్లోర్ స్టైల్స్

ప్రొద్దుటూరు, ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరు కడప జిల్లాలో చాలా ముఖ్యమైన ప్రాంతం... ఇందుకోసరమే గతంలో జిల్లా కేంద్రమైన కడప రిమ్స్ ఏర్పాటు చేయగా జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఇక్కడ ఏర్పాటు చేశారు. పైగా ప్రస్తుతం రాష్ట్ర ఆరోగ్య శాఖ సత్య కుమార్ సొంత ఊరు. దీంతో కూటమి ప్రభుత్వ పాలనలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో వసతుల లేమి తొలగుతుందని ప్రజలు భావించారు. కానీ గత 16 నెలల్లో ఆశించినది జరగలేదు. వివరాల్లోకెళితే.... ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని
చిన్నపిల్లల వార్డు విభాగంలో పగిలిపోయిన ఫ్లోర్ టైల్స్ చూస్తూ చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆశ్చర్యపోతున్నారు. చిన్నపిల్లల వార్డులో రెండు నెలలు గడిచిన పట్టించుకోని అధికారులు అని నిమ్మకు నిరెక్కినట్టు సంబంధిత అధికారులు ఉన్నారని అక్కడ ఉన్న ప్రజలు మండిపడ్డారు. వార్డులో చిన్నపిల్లలు నడవాలంటే భయపడే పరిస్థితి ఉందని చిన్నపిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లల వార్డులో ఫ్లోర్ టైల్స్ బాగు చేయాలని వేడుకుంటున్న రోగులు. ఓపివిభాగంలో బాత్రూం డోర్ కి తాడు కట్టిన దృశ్యం కనబడుతుంది. హాస్పిటల్ తనిఖీ సమయంలో తాడును తొలగించాలని చెప్పిన పట్టించుకోని హాస్పిటల్ అధికారులు అని ఇప్పటికైనా స్పందిస్తారని లేదా అని ప్రజలు వేచి చూస్తున్నారు. అంతేకాకుండా గురువారం డి సి హెచ్ ఓ హిమాదేవి ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ ను



తనిఖీ చేయగా ఇలాంటి పరిస్థితులన్నీ ఆమె చూడలేద అని అక్కడ ఉన్న ప్రజానికం ధ్వజమెత్తారు. గత రోజులలో పత్రికలలో వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో అవకతవకల గురించి ఏమాత్రం తనిఖీ చేయలేదని అర్థమవుతుంది. గురువారం డిసిహెచ్ఓ హిమాదేవి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయగా ప్రభుత్వ బిల్డింగ్ లాస్ట్ ఫ్లోర్లో డోర్ యథావిధి గానే ఉంది. నామమాత్రానికి చిన్న ప్లేవుడ్ ముక్కకి ఇటుకలు అడ్డు పెట్టారు. పేషంట్స్ సంబంధించిన వారు అంతేకాకుండా బయటి నుంచి అనోన్ పర్సన్స్ కూడా వచ్చి బిల్డింగ్ లాస్ట్ ఫ్లోర్ లోకి వెళ్లి ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. గత రోజులలో పత్రికలలో వచ్చినా కూడా వాటిపై చర్యలు తీసుకోలేదని అక్కడ ఉన్న ప్రజలు మండిపడుతున్నారు. డి సి హెచ్ ఓ హిమాదేవి నామమాత్రం తనిఖీ చేశారని అక్కడున్నటువంటి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లోలోపల ఏం జరుగుతున్నాయో అర్థం కావడం లేదని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ప్రశ్నగా మిగిలిపోయింది.

# పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



మొదటి పేజీ తరువాయి భాగం

మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తొలుత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగులచవితి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.
కాంట్రాక్టర్ శీలం అనిల్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, ఆలయ సూపర్నెంటెంట్ అచ్యుత మధుసూదన రావు, ఎంపీడీఓ జంగం స్వర్ణ భారతి, సర్పంచ్ నందిగం మేరీ రాణి, దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్, పీఏసీఎస్ చైర్మన్లు యర్రంశెట్టి సుబ్బారావు, కోసూరు నాగమల్లేశ్వరరావు, పరుచూరి శ్రీనివాసరావు, నాదెళ్ల శరత్ చంద్ర బాబు, బళ్లా సీతారామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బిజెపి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, కోసూరు శివాజీ, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, కోసూరు శివనాగమల్లేశ్వర రావు, యక్కటి నగేష్, గరికిపాటి కృష్ణ ప్రసాద్, జొన్నలగడ్డ రామకృష్ణ ప్రసాద్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామాంజనేయులు, బాదర్ల లోలాక్షుడు, రేపల్లె నాగేంద్రబాబు, యక్కటి రామాంజనేయులు, వీఆర్వో బొడ్డు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ యక్కటి హనుమాన్ ప్రసాద్, బడే రామకృష్ణ, కూరేటి రాఘవేంద్రరావు, కోసూరు మునీంద్ర, ఆలయ సిబ్బంది తోట చెన్నకేశవులు, బర్మా ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ హాస్పటల్‌లో క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): నంద్యాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రిటికల్ కేర్ యూనిట్ కు ఈ రోజు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య సౌకర్యాలను జిల్లా కేంద్రమైన నంద్యాలలో



అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. ఈ నూతన క్రిటికల్ కేర్ యూనిట్ అందుబాటులోకి వస్తే, అత్యవసర చికిత్స అవసరమయ్యే రోగులకు మెరుగైన వసతులు, ప్రత్యేక చికిత్సలు ఇక్కడే అందించడానికి అవకాశం ఉంటుందని, తద్వారా స్థానిక ప్రజలు మెరుగైన వైద్య సేవలు కోసం ఇతర నగరాలకు వెళ్లవలసిన అవసరం తప్పుతుందని వివరించారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ సోహెల్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, ఖండే శ్యామ్ సుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, కామిని మల్లికార్జున, ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు, బ్యాంకు తిమ్మయ్య, జెపి , వేద సాయినాథ్, మున్నా, నాగేశ్వరరావు, విజయ గౌరీ, పద్మ, జోష్న, భారతి, నాగరత్నమ్మ , గుద్దేటి వెంకటేశ్వర్లు, సాయిరాం, ఎబినేజర్, కోమలి మధు, శ్రీకాంత్ నాయుడు , జోసెఫ్ , దూదేకుల దస్తగిరి , తోటరామయ్య, కాజా శంకర్ తదితరులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వైసిపి ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు పొనమాల నాగరాజు జన్మదిన వేడుకలు

## అంబరాన్నింటిన సంబరాలు

## నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబుకు ఘన స్వాగతం



అవనిగడ్డ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు, బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనమాల నాగరాజు జన్మదిన వేడుకలు గురువారం రాత్రి మండల పరిధిలోని నడకుదురులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు, అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు విచ్చేశారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ వికాస్ బాబుకు ఘనస్వాగతం పలికారు. వికాస్ బాబు కార్యకర్తలందరినీ పేరుపేరునా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అందరిలో కలిసిపోయారు. పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నడకుదురు సెంటర్లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 10 కిలోల కేకును పొనమాల నాగరాజు చేత కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. చల్లపల్లి జడ్పీటీసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, నడకుదురు, పురిటిగడ్డ సర్పంచ్లు గౌరిపర్తి సురేష్. మాతంగి రమ్య, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, గౌరిపర్తి రమేష్. పార్టీ ముఖ్య నాయకులు వెనిగళ్ళ తారక జగదీష్, యడ్ల





జగదీష్, జుజ్జువరపు భాగ్యారావు, బుస్సా కమలాకరరావు, రాజేశ్వరరావు, వినోద్, రాజు, రవి, అశోక్, పూర్ణచంద్రరావు, వెంకటేష్, నాగబాబులు ఇలా ఒకరి తర్వాత ఒకరు అందరూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# నంద్యాల మెప్మా పీడీగా 'వెంకట దాస్'

## పట్టణ పేదరిక నిర్మూలనపై 'ప్రత్యేక దృష్టి'

నంద్యాల ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): నంద్యాల పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మరియు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ (మెప్మా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా వెంకట దాస్ గురువారం నంద్యాల పట్టణంలో బాధ్యతలు స్వీకరించారు. ?పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ?ఈ సందర్భంగా నూతన పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పట్టణ ప్రాంత పేదలకు, ముఖ్యంగా స్వయం సహాయక బృందాల ఎస్ హెచ్ జి మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరే కార్యక్రమాలు సకాలంలో క్షేత్రస్థాయి వరకు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ?"మెప్మా ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు– స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఆర్థిక తోడ్పాటు (బ్యాంకు లింకేజీ), వీధి వ్యాపారులకు సహాయం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన ప్రథమ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. పేదరికం లేని, స్వయం సమృద్ధి సాధించిన పట్టణ సమాజాన్ని నిర్మించడంలో నంద్యాల మెప్మా యూనిట్‌ను ఆదర్శంగా నిలపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని



చెప్పారు. ?వెంకట దాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మెప్మా సిబ్బంది, పలు స్వయం సహాయక సంఘాల సభ్యులు,
పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెప్మాలో ఆయన అందించిన సేవలను, సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను పలువురు ప్రశంసించారు. ఆయన సారథ్యంలో నంద్యాల పట్టణంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.